



# మన దునియా

RNI Number
TELTEL/2023/85680

మన అక్షరం - మన ప్రపంచం



రిపోర్టర్లు కావలెను

మన దునియా

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

మన దునియా

9490056011,9603969335



సంపుటి : 3 | సంచిక : 260 | ఏప్రిల్ 8 బుధవారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-


# గుడ్డు ధరలు గల్లంతు..

పౌల్ట్రీ రైతుల గుండెల్లో రైళ్లు..

చికెన్ షాపుల బంద్ సెగ..

తెలుగు రాష్ట్రాల్లో కోడిగుడ్ల మార్కెట్ కుదేలైంది.

మన దునియా,తెలంగాణ,ఆంధ్రప్రదేశ్:ఏప్రిల్ 07

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో కోడిగుడ్ల ధరలు గణనీయంగా పడిపోవడం పౌల్ట్రీ రంగంలో తీవ్ర ఆందోళనకు దారితీసింది. ప్రస్తుతం ఒక గుడ్డు ధర రూ.3.50 నుండి రూ.4.50 మధ్య పడిపోవడంతో రైతులు, చిన్న వ్యాపారులు తీవ్ర నష్టాలను చవిచూస్తున్నారు. ఈ సంక్షోభం పౌల్ట్రీ రంగాన్ని తీవ్రంగా దెబ్బతీస్తోంది.

**ఎందుకీ పరిస్థితి..?**

గుడ్డు ధరలు పడిపోవడానికి ప్రధాన కారణం ఎగుమతులు నిలిచిపోవడం. పశ్చిమాసియాలో నెలకొన్న ఇరాన్, ఇజ్రాయెల్ యుద్ధ వాతావరణం కారణంగా గల్ఫ్ దేశాలకు జరిగే గుడ్ల ఎగుమతులు తీవ్రంగా దెబ్బతిన్నాయి. హైదరాబాద్ సహా తెలుగు రాష్ట్రాల నుండి రోజూ కోట్ల సంఖ్యలో గుడ్లు విదేశాలకు ఎగుమతి అవుతాయి. కానీ, యుద్ధం కారణంగా ఈ ఎగుమతులు నిలిచిపోయాయి. దీంతో, విదేశాలకు వెళ్లాల్సిన గుడ్ల



## 'నీ పో, మోనే విజయన్!' అంటూ కేరళం సీఎంకు రేవంత్ కౌంటర్

పినరయి విజయన్ విమర్శలకు సీఎం రేవంత్ రెడ్డి ఘాటు స్పందన

విజయన్ వాడిన గణాంకాలు బీఆర్ఎస్ ప్రభుత్వానివని వెల్లడి

మా 28 నెలల పాలనను కేరళం 70 ఏళ్ల ప్రగతితో పోల్చడం తగదన్న రేవంత్

తన ప్రభుత్వ విజయాలు వివరించేందుకు తిరువనంతపురం వస్తానని ప్రకటన




## హైదరాబాద్‌లో రూ.64.35 లక్షల డ్రగ్స్ స్వాధీనం




## బీజేపీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో మార్పు మొదలవుతుంది: అమిత్ షా



పశ్చిమ బెంగాల్‌లో ఒక్కసారి బీజేపీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో మార్పు మొదలవుతుందని కేంద్రమంత్రి అమిత్ షా అన్నారు. అసోంలోని బరాక్ లోయలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ, పశ్చిమ బెంగాల్‌లో అభివృద్ధి జరగాలన్నా, అక్రమ చొరబాటుదారులను తరిమికొట్టాలన్నా అది బీజేపీకే సాధ్యమని అన్నారు.

## తెలంగాణ కూతురుగా చెబుతున్నా..!: కేరళ ప్రజలకు కల్వకుంట్ల కవిత విజ్ఞప్తి

ఆరు గ్యారెంటీల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని విశ్వసించవద్దని, పినరయి విజయన్ నేతృత్వంలోని ఎల్డీఎఫ్ కూటమిని గెలిపించాలంటూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కేరళ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆమె ఒక వీడియోను విడుదల చేశారు. "జై తెలంగాణ, జై కేరళ" అంటూ ప్రారంభించారు. "తెలంగాణ కూతురిగా కేరళ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను" అంటూ వీడియోను విడుదల చేశారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేరళలో కాంగ్రెస్ పార్టీకి ప్రచారం చేశారని, ఇచ్చిన హామీలు అమలు చేశామని నమ్మించే ప్రయత్నం చేశారని అన్నారు. ఎన్నికల సమయంలో వారు ఆరు గ్యారెంటీలు ఇచ్చారని, కానీ కేవలం సగం గ్యారెంటీ 'ఉచిత బస్సు'ను మాత్రమే అమలు చేశారని పేర్కొన్నారు.



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

# 'నీ పో, మోనే విజయన్!' అంటూ కేరళం సీఎంకు రేవంత్ కౌంటర్

సుస్థిరాభివృద్ధిలో తెలంగాణ ఆరో స్థానంలో ఉందంటూ కేరళం ముఖ్యమంత్రి పినరయి విజయన్ 'ఎక్స్' వేదికగా చేసిన విమర్శలపై సీఎం రేవంత్ రెడ్డి ఘాటుగా స్పందించారు. ఇది అసంబద్ధ పోలిక అని పేర్కొంటూ, వాస్తవ గణాంకాలతో కూడిన ఆరు పేజీల సుదీర్ఘ లేఖను సోమవారం విడుదల చేశారు. విజయన్ చేసిన ఆరోపణలను తిప్పికొడుతూ, మలయాళంలోనే చురక అంటించారు. విజయన్ తన ఆరోపణలకు వాడుకున్న గణాంకాలు 2023-24కి సంబంధించినవని, అవి తెలంగాణలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలన చివరి దశలోనివని రేవంత్ గుర్తుచేశారు. కేరళంలో విజయన్ సర్కారు 120 నెలలుగా అధికారంలో ఉందని, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి కేవలం 28 నెలలే అయ్యిందని పేర్కొన్నారు. 70 ఏళ్ల కేరళ ప్రస్థానాన్ని తమ 28 నెలల పాలనతో పోల్చడం విజయన్ వంటి సీనియర్ నేత స్థాయికి తగదని హితవు పలికారు. గత 60 ఏళ్లుగా అన్ని ప్రభుత్వాల కృషి, గల్ఫ్ దేశాల నుంచి వస్తున్న విదేశీ మారకద్రవ్యం వల్లే కేరళంలో పేదరికం తగ్గిందని, ఆ ఘనత కేవలం ఎల్డీఎఫ్ ప్రభుత్వానిది కాదని రేవంత్ స్పష్టం చేశారు. తెలంగాణ ఏర్పడి 12 ఏళ్లే కాగా, అందులో 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలన, కేంద్రంలో బీజేపీ సృష్టించిన ఆర్థిక విధ్వంసం వల్లే రాష్ట్రంలో పేదరికం 5.88 శాతంగా నమోదైందని వివరించారు. తాను ఏప్రిల్ 7న తిరువనంతపురం వచ్చి, తమ ప్రభుత్వ 28 నెలల విజయాలను వ్యక్తిగతంగా వివరిస్తానని రేవంత్ తెలిపారు. కేరళం ఎదుర్కొంటున్న మేధోవలసలు, పారిశ్రామిక స్తబ్దత వంటి సమస్యలను రేవంత్ ప్రస్తావించారు. "కేరళం ప్రజలు నాకు నేర్పిన మాటను ఇప్పుడు పూర్తి ఆప్యాయతతో మీకు చెబుతున్నాను.. నీ పో, మోనే విజయన్! (వెళ్లు అబ్బాయ్ విజయన్!)" అంటూ రేవంత్ తన లేఖను ముగించారు.

## తెలంగాణ కూతురుగా చెబుతున్నా..!: కేరళ ప్రజలకు కల్వకుంట్ల కవిత విజ్ఞప్తి

(మొదటి పేజీ తరువాయి)

తాను తెలంగాణ బిడ్డనని, త్వరలో రాజకీయ పార్టీని కూడా ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో కేరళ ప్రజలను మోసగిస్తున్నారని ఆరోపించారు. ఆడపడుచులకు నెలకు రూ.2,500, యువతకు ఉద్యోగాలు, రైతులకు బోనస్, పెన్షన్ పెంపు వంటి హామీలు ఇచ్చి కూడా వాటిని అమలు చేయలేదని విమర్శించారు. తెలంగాణ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్, అవినీతిలో కూరుకుపోయిందని విమర్శించారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పార్టీకి ఏటీఎంగా మారిందని ఆరోపించారు. అవినీతి ద్వారా తెలంగాణ నుంచి వచ్చిన సొమ్మును కాంగ్రెస్ కేరళలో ఖర్చు చేస్తోందని ఆరోపించారు. ఇలాంటి పరిస్థితుల్లో ఎల్డీఎఫ్‌కు ఓటు వేయాలని కోరారు.

## బీజేపీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో మార్పు మొదలవుతుంది: అమిత్ షా

(మొదటి పేజీ తరువాయి)

అసోంలోని బరాక్ ప్రాంతంలో బెంగాలీలు ఎక్కువగా ఉంటారు. దీనితో ఆయన ఇక్కడ చొరబాటుల అంశాన్ని ప్రస్తావించారు. పౌరసత్వ చట్టసవరణ ప్రకారం గూఢచర్యం చేసే వ్యక్తులకు దేశంలో స్థానం లేదని అన్నారు. కానీ ఈ చట్టాన్ని కాంగ్రెస్ వ్యతిరేకిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెడ్ కార్పెట్ వేసి మరీ అక్రమ చొరబాటుదారులకు ప్రవేశం కల్పిస్తోందని విమర్శించారు. అక్రమ చొరబాటుదారులకు ఆశ్రయమిచ్చేందుకు భారత్ ఏమీ ధర్మసత్రం కాదని వ్యాఖ్యానించారు. బెంగాల్‌లో బీజేపీకి అధికారం ఇస్తే మార్పు చేసి చూపిస్తామని హామీ ఇచ్చారు. బెంగాల్‌లో ఇప్పటికే తిష్టవేసిన చొరబాటుదారులను వారి దేశానికి తరిమికొడతామని హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకులకు అసలు ప్రజల కష్టాలు తెలుసుకోవాలనే ఉద్దేశం ఉండదని విమర్శించారు. రాహుల్ గాంధీ నిరసనకారులను కూడా ప్రశంసిస్తారని ఎద్దేవా చేశారు. అస్సామీ, బెంగాలీలను సంప్రదాయ భాషలుగా ప్రకటించేందుకు మోదీ ఆలోచన చేస్తున్నారని తెలిపారు.

## హైదరాబాద్‌లో రూ.64.35 లక్షల డ్రగ్స్ స్వాధీనం

హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో భారీ మొత్తంలో డ్రగ్స్ పట్టుకున్నారు. చిలకలగూడ, ఆదిభట్ల, సనత్ నగర్ పోలీసులు జాయింట్ ఆపరేషన్ నిర్వహించి, రూ.64.35 లక్షల డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్ సరఫరా చేస్తున్న ఐదుగురిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసు వివరాలను టాస్క్‌ఫోర్స్ డీసీపీ వైభవ్ గైక్వాడ్ వెల్లడించారు. ఈ ఆపరేషన్‌లో డ్రగ్స్‌తో పాటు రూ.50,000 నగదు, ద్విచక్ర వాహనం, మొబైల్ ఫోన్లను సీజ్ చేసినట్లు తెలిపారు. నిందితులు గతంలో ఉద్యోగాలు చేశారని, ఆ తర్వాత టైల్స్ వ్యాపారం నిర్వహించినట్లు చెప్పారు. ఈ వ్యాపారంలో నష్టం రావడంతో ఆ తర్వాత డ్రగ్స్ వ్యాపారంలోకి వచ్చారని చెప్పారు.



# చైల్డ్ లైన్(1098) కోఆర్డినేటర్ సమన్వయ లోపం పైన చర్యలు ఉండేనా...!?

**మహిళా శిశు సంక్షేమ శాఖభూపాలపల్లి**

**బాల రక్ష భవన్లో కండ్లమందు అక్రమాలు కనిపించిన అధికారులకు తెల్యచేయకోవడం..!?**

**నన్ను ఏమైనా అంటే ఎస్‌సి/స్టి కేసు పెడతా అని బెదిరింపులు.?**

**1098 కాల్స్ పట్టించుకునే నాథుడే కరువు..?!**

**అధికారులు మెమోల వరకే పరిమితమా?**

**1098 భూపాలపల్లి చుట్టు పక్కల గ్రామాల వరకే పరిమితం.?**

**ఉద్యోగ బాధ్యత మరిచి కాలయాపనకు ప్రాధాన్యత ?**

**ఏ ఎండకు ఆ గొడుగు పడుతున్న కోఆర్డినేటర్..?!**

**1098 కోఆర్డినేటర్ పైన చర్యలు ఉండవా అని అనుమానాలు..?**

మన దునియా నిఘా బృందం ఉమ్మడి వరంగల్ జిల్లా



భూపాలపల్లి మహిళా శిశు సంక్షేమ శాఖ పర్యవేక్షణలో పని చేస్తున్న అత్యవసర విభాగం 24/7 గంటలు పని చేయవలసిన చైల్డ్ హెల్ప్ లైన్ (1098) లో పని చేస్తున్న పొరుగు సేవల సిబ్బందిని సమన్వయం చేసి ఆపదలో ఉన్న పిల్లల రక్షణ కోసం 1098 కు కాల్ చేయగానే "మేము ఉన్నాము!" అని అభయం ఇచ్చే ఈ చైల్డ్ హెల్ప్ లైన్ సమన్వయకర్త ఉద్యోగ భద్రత కోసం పిల్లల భద్రత మరిచి "మాయల మాంత్రికుడుగా అవతారం ఎత్తి" సిబ్బందితో విభేదాలకు దిగడం,ఆ సిబ్బంది ఎలా చేసినా పట్టించుకోకుండా ఉండడం,అంతేకాకుండా అసలు భూపాలపల్లి జిల్లాలో ఎన్ని మండలాలు ఉన్నాయి? ఆ మండలాల పరిధిలో ఎన్ని గ్రామాలు ఉన్నాయి? అనేది కూడా తెలియని పరిస్థితిలో ఉన్నాడు అంటే ఈ కోఆర్డినేటర్ అవసరమున్న పిల్లలకు ఎలాంటి సేవలు అందిస్తున్నాడో చెప్పకనే చెప్పినట్లు అర్థం అవుతుంది అని అంటున్నారు.అంతే కాకుండా 1098 కు వచ్చిన ఫోన్లు కూడా లెక్క చేయకుండా కేస్ ఐడీలు ఉంటే ఆ పిల్లలను కాపాడుకున్నా కాపాడినట్లు రాసుకోవడం జరుగుతుంది.అని కొంతమంది సిబ్బంది అనుకుంటున్నట్లు తెలుస్తుంది. ఈ కోఆర్డినేటర్‌కు అందులో పని చేసే సిబ్బందికి జరిగిన ఇబ్బందులు అన్ని చెప్పినా ఎవ్వరు ఎక్కడ ఆయినా పోనియ్యి నేను ఎవరి గురించి పట్టించుకోను అని ఊరుకుంటే,ఆ చిరుద్యోగులు వారి పదవికి రాజీనామా చేసి వెళ్ళిపోయారు అనే విషయం కూడా వెలుగులోకి వచ్చింది.ఈ కోఆర్డినేటర్ను ఎవ్వరు ఏమన్నా అంటే యస్సియస్ అట్రాసిటి కేసు పెట్టిస్తా అని భయపెట్టడం వలన ఇబ్బందికి గురి అవుతున్నట్లు తెలుస్తుంది. ఈ కోఆర్డినేటర్ పైన అనేక ఆరోపణలు ఉన్నట్లు అనుమానాలు తన ఎంపిక విధానంలో కూడా మోసపూరితంగా వచ్చినట్లు అపవాదాలు ఉన్నట్లు, "కోఆర్డినేటర్" విధి నిర్వహణలో పొరపాట్లు జరుగుతున్నవి అని ఎన్ని మెమోలు ఇచ్చినా భయం లేకుండా పోయింది అని తోటి ఉద్యోగస్తులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.ఈ కోఆర్డినేటర్‌కు కూడా అలవాటు పడిపోయిండని. డిడబ్ల్యుఓ నుండి ఒక మెమో ఇస్తారు అంతే కదా! చర్యలు ఏమి ఉండవు అని డిడబ్ల్యుఓ సంబంధిత అధికారులను కూడా చులకనగా చూస్తున్నట్లు తోటి సిబ్బంది గుసగుసలుఇదే కాకుండా "బాల రక్షా భవన్లో ఈ కోఆర్డినేటర్ తన కళ్ల ముందే జరిగిన ప్రత్యక్షంగా చూసిన అన్యాయాలను కూడా సంబంధిత అధికారులకు చెప్పకపోవడం జరుగుతుంది అనేది వస్తాం అంటున్నారు అని తెలుస్తుంది ఉద్యోగం కోసం మాత్రమే ఆలోచించే వ్యక్తి కానీ రక్షణ సంరక్షణ కావాల్సిన పిల్లలను ఆదుకోవాలి అనే ఆలోచన లేనట్లు, ఇలాంటి చైల్డ్ హెల్ప్ లైన్ (1098) ను కలెక్టర్ కార్యాలయానికి మార్చితే ఖచ్చితమైన పర్యవేక్షణ ఉంటుంది అని, సిబ్బందితో సమన్వయం ఉంటుంది అని పలువురు తోటి ఉద్యోగులు సంబంధిత అధికారులకు చెప్పాలని ఆలోచిస్తున్నట్లు తెలిసింది

**వివరాల్లోకి వెళ్తే**

గతంలో చైల్డ్ లైన్ (1098) ను ప్రభుత్వాలు ఒక స్వచ్ఛంద సంస్థ నిర్వహణలో పిల్లల రక్షణ సంరక్షణ లో భాగంగా అత్యవసర సేవలు అందించేది. కొన్ని నెలల క్రితం మిషన్ వాత్సల్య మార్గదర్శకాలు రావడంతో చైల్డ్ హెల్ప్ లైన్ (1098) కొద్దిగా మార్చి అందులో పొరుగుసేవలకు సంబంధించిన ఒక అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా ఉద్యోగులను నియమించడం జరిగింది.కానీ మిషన్ వాత్సల్య మార్గదర్శకాల ప్రకారం గతంలో చైల్డ్ లైన్‌లో పని చేసిన అర్హతగల ఉద్యోగులకు ప్రాధాన్యత ఇవ్వాలి అని ఉన్నా కూడా డిసిపియు లో పనిచేసే ఒక స్థానిక వ్యక్తి చక్రం తిప్పి ఆయనకు అనువుగా ఉన్నవారిని, అనుభవం లేని వారిని, కొంత మంది రిజైన్ చేసిన వారిని ఆ స్థానిక వ్యక్తి ఇష్టానుసారంగా అర్హతలు మార్చుతూ ప్రభుత్వ అధికారులను మభ్యపెట్టి ఎంపిక చేయడం జరిగింది అని నష్టపోయిన అర్హత గల నిరుద్యోగులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు అంతే కాకుండాఈ ఎంపిక విధానంలో ఆ 'ఊసరవెల్లి' ప్రధాన భూమిక పోషించినట్లు అర్హత గల నిరుద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే, ప్రస్తుత 1098 కోఆర్డినేటర్ ఎంపిక సమయంలో పోస్టుకు మొదటి లిస్టులో రిజెక్టేడ్ అని రావడం తర్వాత రెండవ లిస్టులో తన పేరు రావడం జరిగింది అని, అలా ఎలా వస్తుంది అని ఇందులో స్థానిక ఐసిపిఎస్‌లో పనిచేసే ఒక ఉద్యోగి చక్రం తిప్పి అర్హత అనుభవం ఉన్నవారికి లేకుండా అనుభవం లేకుండా రిజెక్ట్ అయినవారికి కోఆర్డినేటర్ పోస్టు ఇప్పించుటలో చేతివాటం ప్రదర్శించినట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.అయితే ప్రస్తుతం పని చేస్తున్న కోఆర్డినేటర్ ఆయన స్వంత పనుల కోసం మాత్రమే ఉద్యోగం చేస్తున్నట్లు అనిపిస్తుంది.?కోఆర్డినేటర్‌గా పని చేసే వ్యక్తి ఆయన ఆధీనంలో పని చేసే సిబ్బందిని సమన్వయం చేయకుండా విఫలమైనట్ల తోటి సిబ్బంది ఆవేదన తో ఉన్నారు. ఇలాంటి కోఆర్డినేటర్ ఆపదలో ఉన్న బాలలను ఎలా రక్షిస్తాడు అనేది పెద్ద ప్రశ్న.అయితే అసలు భూపాలపల్లి జిల్లాలో ఎన్ని మండలాలు ఉన్నాయి,అందులో ఎన్ని గ్రామాలు ఉన్నాయి అనేది ఇప్పటి వరకు కూడా ఆయనకు తెలియదు అంటున్నారు.? ఎందుకంటే ఈ సి.ఓ కేవలం నగరం చుట్టూ తిరుగుతూ కాలం వెళ్లదీస్తుంటాడు అని కొంతమంది ఉద్యోగుల అభిప్రాయం.ఇలా చెప్పుకుంటూ వెళ్తే అనేక లోపాలతో పనిచేస్తున్న చైల్డ్ హెల్ప్ లైన్ (1098) పైన పూర్తి విచారణ జరిపి చట్టప్రకారం చర్య తీసుకోవాలని నిరుద్యోగ సంఘాలు, బాలల హక్కుల సంఘాలు జిల్లా కలెక్టర్‌ను పత్రిక ద్వారా కోరుతున్నారు.

# గుడ్డు ధరలు గల్లంతు..

(మొదటి పేజీ తరువాయి)

నిల్వలన్నీ స్థానిక మార్కెట్‌లోకి వచ్చాయి. ఫలితంగా, సరఫరా ఒక్కసారిగా పెరిగి ధరలు కుప్పకూలాయి.దీనితో పాటు, వేసవి ప్రభావం కూడా గుడ్డు వినియోగంపై పడింది. ఎండలు కాలంలో గుడ్లు తింటే శరీర వేడి పెరుగుతుందనే భావనతో చాలామంది ప్రజలు గుడ్లు తినడం తగ్గించారు. దీనివల్ల కూడా డిమాండ్ తగ్గి, ధరలు మరింత పడిపోయాయి.

**పౌల్ట్రీ రైతుల ఆవేదన**

ధరల పతనం పౌల్ట్రీ రైతులను తీవ్రంగా దెబ్బతీసింది. కోడి ఆహారం, మందులు , ఇతర నిర్వహణ ఖర్చులు పెరిగిపోవడంతో గుడ్ల ఉత్పత్తి వ్యయం పెరిగింది. కానీ, ధరలు పడిపోవడంతో రైతులకు పెట్టుబడి కూడా రాని పరిస్థితి ఏర్పడింది. చాలామంది రైతులు నష్టాల కారణంగా తమ పౌల్ట్రీ ఫారాలను మూసివేయడానికి సిద్ధమవుతున్నారు. ఇది పౌల్ట్రీ రంగంపై తీవ్ర ప్రభావం చూపుతుంది.

**చికెన్ షాపుల బంద్ సమ్మె**

ఈ సంక్షోభాన్ని మరింత హైలైట్ చేస్తూ, తెలంగాణ చికెన్ షాప్ ఓనర్స్ అసోసియేషన్ ఏప్రిల్ 1, 2026 నుండి రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక బంద్‌కు పిలుపునిచ్చింది. ఈ బంద్ వల్ల చికెన్ ధరలు పెరిగిపోతాయనే భయంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

**పరిష్కారం కోసం కృషి**



ఈ సంక్షోభాన్ని పరిష్కరించడానికి ప్రభుత్వం , పౌల్ట్రీ అసోసియేషన్‌లు కృషి చేయాలి. ప్రభుత్వం రైతులకు సబ్సిడీలు అందించడం, అలాగే గుడ్ల నిల్వ కోసం సరైన సౌకర్యాలు కల్పించడం ద్వారా రైతులకు సహాయపడాలి. అలాగే, ప్రజలలో గుడ్డు వినియోగంపై అవగాహన పెంచడం ద్వారా కూడా ఈ సమస్యకు పరిష్కారం కనుగొనవచ్చు.ఈ సంక్షోభం పౌల్ట్రీ రంగానికి ఒక పెద్ద సవాలుగా నిలిచింది. కానీ, ప్రభుత్వం ,పౌల్ట్రీ అసోసియేషన్‌ల సహకారంతో ఈ సమస్యకు పరిష్కారం కనుగొనవచ్చని ఆశిద్దాం

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం


# ఈనెల 15 న ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలు?

**మన దునియా,హైదరాబాద్:ఏప్రిల్ 07**




తెలంగాణ ఇంటర్మీడియట్ 2026 మొదటి, రెండవ సంవత్సరం ఫలితాలపై సస్పెన్స్ కొనసాగుతుంది. ఈ వారం ఫలితాలు వస్తాయని ఆశించిన విద్యార్థులు మరికొన్ని రోజులు నిరీక్షించక తప్పడం లేదు. తాజా సమాచారం ప్రకారం..వచ్చే వారం తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదలయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఏప్రిల్ 12 నుంచి 15వ తేదీ మధ్యలో ఫలితాలను వెల్లడించేందుకు ఇంటర్ బోర్డు అధికారులు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నా రు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తం గా నిర్వహిం చిన స్పాట్ వాల్యూయేషన్ ప్రక్రియ చివరి దశకు చేరుకుంది. మరో రెండు రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తిగా ముగియనుంది.గత అనుభవాలను దృష్టి లో ఉంచుకుని, ఈసారి ఫలితాల విషయంలో ఇంటర్ బోర్డు అత్యంత అప్రమత్తంగా వ్యవహరి స్తోంది. ఎలాంటి సాంకేతిక లోపాలు లేదా మార్కుల లెక్కింపులో తప్పులు దొర్లకుండా డబుల్ చెక్ పద్ధతిని అనుసరిస్తున్నా రు. ఇప్పటికే ఒకసారి వాల్యూయేషన్ పూర్త యినప్పటికీ, అత్యున్నత ప్రమాణాల కోసం మరోసారి ఫలితాలను పరిశీలిస్తున్నారు. ముఖ్యంగా కేవలం ఒకే ఒక్క పేపర్‌లో ఫెయిల్ అయిన విద్యార్థుల విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తు న్నారు. అటువంటి విద్యార్థుల సమాధాన పత్రాలను మరోసారి రీ-వాల్యూయేషన్ చేయిస్తున్నారు. దీనివల్ల పొరపాట్లు జరిగి విద్యార్థు లు నష్టపోకుండా ఉండే అవకాశం ఉంటుంది. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని బోర్డు తీసుకున్న ఈ నిర్ణయంపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.ఫలితాల వెల్లడికి సంబంధించి ప్రభుత్వం నుంచి కూడా గ్రీన్ సిగ్నల్ రావాల్సి ఉంది. వచ్చే వారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి షెడ్యూల్, ఆయన లభ్యత ఆధారంగా ఫలితాల తేదీని అధికారికంగా ఖరారు చేయనున్నారు

# డ్వాక్రా అధికారుల వేధింపులు తాళలేక సభ్యురాలు ఆత్మహత్యాయత్నం

- **మూడు సంవత్సరాలుగా అధికారుల చుట్టూ తిరుగుతున్న ఏ ఒక్కరు పట్టించుకోవడం లేదని ఆవేదన**
- **తన సంతకం లేకుండానే ఫోర్జరీ చేసి తొలగించారంటూ ఆరోపణలు**
- **ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సదరు డ్వాక్రా మహిళ**

**మన దునియా,మోపిదేవి అవనిగడ్డ:ఏప్రిల్ 07**




రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకువచ్చిన పథకాలలో ప్రపంచవ్యాప్తంగా ఓ ప్రత్యేక గుర్తింపు పొందిన ద్వాకా సంఘాలు నేడు అధికారుల అలసత్వము, అవినీతి కారణంగా డ్వాక్రా సంఘాల లక్ష్యానికి తూట్లు పడుతున్నాయి. మోపిదేవి మండలంలోని కె కొత్తపాలెం పంచాయతీ శివారు ఉత్తర పాలెం గ్రామానికి చెందిన కాకర్లమూడి వాణి.. మేరీ గ్రూపులో సభ్యురాలుగా ఉన్నారు. మూడు సంవత్సరాల క్రితం 9 మంది సభ్యులుగా ఉన్న గ్రూపు నుండి. గ్రూపు అధ్యక్షురాలు ముఖ్యపరు లు కలిసి తనను అన్యాయముగా తొలగురించి పొదుపు డబ్బులు కట్టించుకోవడం లేదు. నా సంతకం లేకుండా ఎలా తొలగిస్తారు అంటూ మోపిదేవి మండల ఏపిఎం సీసీ ల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోకపోవడంతో జిల్లా కలెక్టర్ గారు డ్వాక్రా పిడి గారు దృష్టికి మూడు సంవత్సరాలుగా తీసుకువెళ్లిన ఏ ఒక్కరు పట్టించుకోవడంలేదని బాధ్యతరాలు తెలిపారు. సంతకం లేకుండా ఆమెకు తెలియజేయకుండా తొలగించసామని అబద్ధపు ప్రచారం చేస్తున్నారంటూ ఆమె అధికారులకు తెలియజేసిన కనీసం పట్టించుకోవడంలేదని ఆరోపిస్తూ వచ్చారు. తనకు తెలిసిన సమాచారం ద్వారా వివరాలు సేకరించగా తనను గ్రూపు నుంచి తొలగించకుండా ఫోర్జరీ సంతకాలతో సంఘాశీశ్రీశీ నడిపిస్తూ తన పేరు మీద బ్యాంకు లింకేజీ లోనూ తీసుకొని వారి పంచుకున్నట్లు ఆమె ఆరోపించారు.ఈ విషయాలను జిల్లా కలెక్టర్ డ్వాక్రా పిడి మోపిదేవి మండల ఏపీఎంల దృష్టికి తీసుకువెళ్లి గ్రూపుకు సంబంధించి బ్యాంక్ స్టేట్మెంట్లు పరిశీలించితే వాస్తవాలు తేటతెలమవుతాయని ఆమె అనేక పర్యాయాలు చెప్పిన ఏ ఒక్కరు పట్టించుకోలేదని బంధువులు తెలిపారు.గ్రూపు నుంచి తొలగించామంటూ అసత్య ప్రచారాలు చేయటమే కాకుండా 70 వేల రూపాయలు చెల్లిస్తే నీకు న్యాయం చేస్తామని మోపిదేవి మండల డ్వాక్రా అధికారులు పదేపదే అనటంతో జిల్లా స్థాయి అధికారులు కూడా సమస్య పరిష్కారం చేయడంలో సర్వచోపకపోవడంతో ఆవేదనకు చెంది మనస్థాపానికి లోనై ఆత్మహత్యయత్నానికి పాల్పడినట్లు ఆమె తెలిపారు.మూడు సంవత్సరాలుగా మండల జిల్లా అధికారుల చుట్టూ న్యాయం చేయమని తిరుగుతున్న ఏ ఒక్కరు పట్టించుకోవటం లేదంటూ బాధ్యత మహిళ ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం చల్లపల్లి ఆసుపత్రిలో ఆమె చికిత్స పొందుతున్నారు.

# తుది దశకు విజయవాడ -కాజీపేట మూడవ రైల్వే లైన్!

**మన దునియా,హైదరాబాద్:ఏప్రిల్ 07**

విజయవాడకాజీపేట మధ్య అత్యంత కీలకమైన మూడో రైల్వే లైన్, విద్యుదీకరణ ప్రాజెక్ట్ పనులు శరవేగంగా తుది దశకు చేరుకుంటున్నాయి. దక్షిణ మధ్య రైల్వే నెట్‌వర్క్‌లో ఈ మార్గం అత్యంత రద్దీగా ఉండే ప్రాంతం కావడంతో, ఈ ప్రాజెక్ట్ పూర్తి కావడం రవా ణా వ్యవస్థలో ఒక మైలు రాయిగా నిలవనుంది. మొత్తం 219 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న ఈ ప్రాజెక్టును భారత రైల్వే అత్యంత ప్రాధాన్యతతో చేపట్టింది. తాజా సమాచారం ప్రకారం.. ఇప్పటికే 199 కిలోమీటర్ల మేర రైల్వే లైన్ , విద్యుదీకరణ పనులు విజయవంతంగా పూర్తయి, రైళ్ల రాకపోకలకు సిద్ధంగా ఉన్నాయి. మిగిలిన కొద్దిపాటి పనులు కూడా యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయి.ఈ మూడో రైల్వే లైన్ అందు బాటులోకి రావడం వల్ల ఎన్నో ప్రయోజనాలు చేకూరనున్నాయి. ముఖ్యంగా విజయవాడ కాజీపేట మధ్య నిరంతరం కొనసాగే రైళ్ల రద్దీ ఈ కొత్త లైన్ వల్ల గణనీయంగా తగ్గుతుంది. దీనివల్ల ప్రయాణీకుల రైళ్లు ఆలస్యం కాకుండా సమయానికి నడిచే అవకాశం ఉంటుంది. ఈ మార్గం ప్రధానంగా బొగ్గు, సిమెంట్ రవాణాకు కీలక కేంద్రం. మూడో లైన్ ద్వారా గూడ్స్ రైళ్ల రాకపోకలు వేగవంతమై, పరిశ్రమలకు అవసరమైన ముడి సరుకులు సకాలంలో చేరుతాయి. అంతే కాకుండా.. ప్రాజెక్ట్‌లో భాగంగా జరిగిన పూర్తిస్థా యి విద్యుదీకరణ వల్ల ఇంధన ఖర్చులు తగ్గడమే కాకుండా, పర్యావరణహి తమైన రవాణా సాధ్యమవుతుంది.ఈ రైల్వే లైన్ అభివృద్ధి కేవలం రవాణా సౌకర్యాలకే పరిమితం కాకుండా.. ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ రాష్ట్రాల మధ్య ఆర్థిక వారధిగా నిలవనుంది. ఈ మార్గం వెంబడి ఉన్న పారిశ్రామిక ప్రాంతాలు, వ్యవసాయ మార్కెట్లు వేగంగా అభివృద్ధి చెందే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. దీని వల్ల స్థానిక వ్యాపారవేత్తలకు, కార్మికు లకు మెరుగైన అవకాశాలు లభిస్తాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుంచి నగరాలకు కనెక్టివిటీ పెరగడం వల్ల ఉపాధి అవకాశాలు కూడా మెరుగుపడతాయి. మొత్తానికి.. విజయవాడ కాజీపేట మూడో లైన్ ప్రాజెక్ట్ పూర్తికావడం అనేది తెలుగు రాష్ట్రాల సమగ్ర అభివృద్ధిలో ఒక కీలక మలుపుగా మారనుంది.



## నేడు శ్రీశైల క్షేత్రంలో అమ్మవారికి కుంభోత్సవం!

**మన దునియా,నంద్యాల జిల్లా:ఏప్రిల్ 07**



నంద్యాల జిల్లాలోని పవిత్ర క్షేత్రం జ్యోతిర్లింగాలలో ఒకటైన శ్రీశైలం క్షేత్రంలో ఈరోజు భ్రమరాంబిక అమ్మవారి వార్షిక కుంభో త్సవం అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేసి భక్తులకు సకల సౌకర్యాలు కల్పించారు.భ్రమరాంబాదేవికి కుంభోత్సవం జరగనున్న నేపథ్యంలో అమ్మవారి ఆలయానికి నిమ్మకాయ లతో నేత్రశోభితంగా అలం కారం చేశారు. తెల్లవారుజా మున అమ్మవారికి ఏకాం తంగా విశేష పూజలు నిర్వహించారు. ఉదయం అమ్మవారికి సాత్త్విక బలిగా గుమ్మడి, కొబ్బరికాయలు సమర్పణ, సాయంత్రం స్వామివారికి అన్నాభిషేకం చేసి ఆలయ ద్వారాలు మూసివేస్తారు. సాయంత్రం ఆలయ ఉద్యోగి స్త్రీ వేషధారణలో అమ్మవారికి కుంభహారతి సమర్పిస్తారు. కుంభహారతి తర్వాత అమ్మవారి మూలవిరాట్‌కు పసుపు, కుంకుమలతో అభిషేకం చేస్తారు. రాత్రి 7 గంటల నుంచి అమ్మవారి దర్శనానికి భక్తులకు అనుమతి ఉంటుంది.

## తమిళనాడులో హెడ్ కానిస్టేబుల్ రేవతి సాత్తాన్‌కుళం లాకప్ డెత్ కేసులో 9 మంది తోటి పోలీసులకు ఉరి శిక్ష పడటానికి కారణమైన కీలక సాక్షి

**మన దునియా,తమిళనాడు: ఏప్రిల్ 07**



ఒక సందర్భంలో మనసాక్షి ఎలా వ్యవస్థ కంటే పెద్దదవుతుందో చూపించిన ఒక అద్భుతమైన ఉదాహరణ. తమిళనాడులో జరిగిన ఆ లాకప్ మరణాలు దేశాన్ని కుదిపేసిన ఘటన. కానీ ఆ దారుణం బయటకు రావడానికి కారణం రేవతి .సంఘటన జరిగిన తర్వాత స్టేషన్‌లో పరిస్థితి ఎలా ఉందంటే జరిగినది బయటికి రాకూడదనే ఒక ఒత్తిడి స్పష్టంగా కనిపించింది. సాక్ష్యాలను తుడిచేయాలి, కథను మార్చాలిడ ఇవే ప్రధాన లక్ష్యాలుగా మారిపోయాయి. ఇలాంటి సమయంలో చాలా మంది పోలీసులు సైలెంట్‌గా ఉండటాన్నే సేఫ్‌గా భావిస్తారు. కానీ రేవతి ఆ ఆప్షన్ తీసుకోలేదు ఆమెకి అది కేవలం డ్యూటీ విషయం కాదుడ తన కళ్లముందు జరిగిన దారుణానికి స్పందించాల్సిన బాధ్యత.తోటి సిబ్బంది ఒకవైపుడ పై అధికారుల ఒత్తిడి మరోవైపుడ ఇలాంటి పరిస్థితిలో నిలబడటం అనేది చిన్న విషయం కాదు. అయినా ఆమె వెనక్కి తగ్గలేదు. మేజిస్ట్రేట్ ముందు చెప్పిన ప్రతి విషయం కేసు దిశనే మార్చింది. అది కేవలం ఒక స్టేట్మెంట్ కాదుడ ఆ రాత్రి జరిగిన వాస్తవానికి మొదటి స్పష్టమైన రూపం.పోలీసులు స్టేషన్‌ను శుభ్రం చేసి సాక్ష్యాలను తుడిచివేసినా, ఆమె అత్యంత చాకచక్యంగా గోడల మూలల్లో, టేబుళ్ల కింద మిగిలిపోయిన రక్తపు మరకలను గుర్తించి మేజిస్ట్రేట్‌కు చూపించారు. ఈ రక్తపు చుక్కలే నిందితుల నేరాన్ని శాస్త్రీయంగా నిరూపించడంలో ప్రధాన భూమిక పోషించాయి.సీసీటీవీ ఫుటేజీని మాయం చేసినా, ఆమె తన జ్ఞాపకశక్తితో సంఘటనలు జరిగిన సమయాలను పూసగుచ్చినట్లు వివరించి దర్యాప్తుకు దిక్సూచిలా నిలిచారు.ఇది సాధారణ విషయం కాదు. అదే వ్యవస్థలో ఉండి, అదే వ్యవస్థకు వ్యతిరేకంగా నిజం చెప్పడం అంటే చాలా పెద్ద నిర్ణయం. అయినా ఆమె వెనక్కి తగ్గలేదు.ఆమె చెప్పిన విషయాల ఆధారంగా కేసు బలపడింది. కోర్టు కూడా ఆమె భద్రతపై దృష్టి పెట్టి ప్రత్యేక రక్షణ కల్పించింది. అది ఆమె చెప్పిన నిజానికి వచ్చిన గుర్తింపు.రేవతి చేసిన పని గొప్పగా చూపించాల్సిన అవసరం లేదు. ఆమె చేసింది చాలా సింపుల్ జరిగినదాన్ని దాచలేదు.కానీ అదే సమయంలో చాలా మంది చేయలేని పని అదే.సాత్తాన్‌కుళం కేసులో న్యాయం జరగడానికి కారణాలు చాలా ఉండొచ్చు కానీ నిజం బయటికి రావడానికి కారణమైన పేరు ఒక్కటే రేవతి.హ్యాట్సాఫ్ హెడ్ కానిస్టేబుల్ రేవతి గారు, దేశ వ్యాప్తంగా ఈమెకి ప్రశంసల వెల్లువ

## చలానాలు కట్టకుండా.. రికార్డ్ క్రియేట్ చేశాడు!

**మన దునియా,ఎల్‌బీనగర్:ఏప్రిల్ 07**




సుమారు 95 ట్రాఫిక్ ఉల్లంఘన కేసులు పెండింగ్‌లో ఉన్న కారును ఎల్‌బీనగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు పట్టుకున్నారు. పోలదాస్ సురేష్‌కు చెందిన కారుపై 95 ట్రాఫిక్ చలానాలు ఉన్నట్లు గుర్తించామన్నారు. మొత్తం రూ.36,600 వేల జరిమానాలు పెండింగ్‌లో ఉన్నాయని, కారు యజమాని గతంలో మూడుసార్లు ట్రాఫిక్ పోలీసులను తప్పించుకున్నాడని తెలిపారు. కేసు నమోదు చేసి కారును స్వాదీనం చేసుకున్నామన్నారు...

## వీధి కుక్కల దాడిలో చిరుత పులి మృతి?

**మన దునియా,కడప జిల్లా:ఏప్రిల్ 07**



నీటి కోసమో,ఆహారం కోసమో!వచ్చి కుక్కల దాడిలో చిరుత పులి పిల్ల మృతి చెందింది, ఈ ఘట న కడప జిల్లా దువ్వూరు మండలం పరిధి లోని చిన్న బాకరాపురం గ్రామంలో మంగళవారం ఉదయం చోటుచేసుకుంది. గ్రామ సమీపంలో సంచరిస్తున్న ఒక చిరుత పులి పిల్లపై వీధి కుక్కలు మూకుమ్మడి గా దాడి చేయడంతో, ఆ దాడిలో గాయపడిన చిరుత పిల్ల అక్కడికక్కడే మృతి చెందింది.స్థానిక గ్రామస్తుల కథనం ప్రకారం.. ఆహారం లేదా నీటి కోసం అటవీ ప్రాంతం నుండి జనావాసాల్లోకి వచ్చిన చిరుత పిల్లను చూసిన కుక్కలు ఒక్కసారిగా దానిపై విరుచుకుపడ్డాయి. చిరుత పిల్ల చిన్నది కావడంతో కుక్కల దాడిని తట్టుకోలేక ప్రాణాలు వదిలింది. ఉదయాన్నే పొలాలకు వెళ్లే రైతులు మృతదేహాన్ని గమనించి గ్రామస్తులకు మరియు అటవీ శాఖాధికా రులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న అటవీ శాఖ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని చిరుత మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. “పిల్ల చిరుత ఇక్కడికి వచ్చిందంటే, దాని తల్లి చిరుత కూడా సమీపం లోనే ఉండే అవకాశం ఉంది అన్నారు.రైతులు పంట పొలాల వద్దకు ఒంటరిగా వెళ్లకూడదని ఫారెస్ట్ అధికారులు హెచ్చరిస్తున్నారు.

మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

# ' మీడియా సంస్థలపై దాడి చేయడం వల్ల ఎలాంటి ప్రయోజనం కలగదు'


మన దునియా,హైదరాబాద్: ఏప్రిల్ 07




హైదరాబాద్‌లోని ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయంపై మంగళవారంనాడు వైసీపీ శ్రేణులు దాడికి దిగిన విషయం తెలిసిందే. మావిగన్ గురించి ప్రశ్నిస్తూ 'వీకెండ్ కామెంట్ బై ఆర్కే' కథనంపై రాద్ధాంతం చేస్తూ.. ఆందోళన ముసుగుతో ఈ రకంగా దాడులకు పాల్పడింది వైసీపీ. ఈ దాడులను ఏబీఎన్ ఆంధ్రజ్యోతి డైరెక్టర్ భానుప్రకాశ్ కోగంటి 'ఎక్స్' తీవ్రంగా ఖండించారు. మీడియాపై దాడులు జరగడం ఆందోళన కలిగించే విషయమన్న ఆయన.. ఈ సందర్భంగా అన్ని రాజకీయ పార్టీలకు కీలక సూచన చేశారు. మీడియా అనేది సమాజానికి సమాచారాన్ని అందించే ఓ ప్రధాన వేదిక. ఇది ప్రభుత్వ, ప్రజావిధానాలు, ప్రభుత్వ నిర్లక్ష్యాలు, అలాగే ప్రజల సమస్యలను ప్రతిబింబిస్తుంది. ప్రజాభిప్రాయాలను బయటపెట్టేందుకు ఏ దృక్పథం నుంచైనా కీలక పాత్ర పోషిస్తుంటుంది. మీడియా సంస్థలు వాటి పని అవి చేస్తుంటాయి. వాణిజ్య సంస్థల్లా తమ స్వతంత్రతను పాటిస్తూ సమాచారాన్ని అందిస్తుంటాయి. అలాంటి సంస్థలపై దాడులకు యత్నించడం దుర్మార్గమైన చర్య అవుతుంది.రాజకీయ పార్టీలు తమ ఉద్దేశాలను ప్రజలకు చెప్పాలంటే.. మీడియాను వాడే మార్గాలు అనేకం ఉన్నాయి. నిజంగా ప్రజా సమస్యలపై దృష్టిసారించేటట్లయితే.. వాటిపై పోరాటం చేసి వాస్తవాలను వెల్లడిస్తే ప్రజలు వాటిని అంగీకరిస్తారు. అంతేగానీ.. మీడియా సంస్థలను అడ్డుకునే చర్యల్లో భాగంగా దాడులకు పాల్పడటం సరైన మార్గం కాదు. రాజకీయ పార్టీలు వారి ఆశయాలను ప్రజల్లో తీసుకెళ్లడంలో సమర్థవంతంగా ఉండాలి. మీడియా సంస్థలపై దాడి చేయడం లేదా వాటిని నియంత్రించడమనేది ఆలోచనాపరమైన స్వేచ్ఛను దెబ్బతీయడమే..

# జీవన్ రెడ్డి చేరితే .. సీనియర్ బీఆర్ఎస్ నేతలు జంప్ !?

మన దునియా,కరీంనగర్:ఏప్రిల్ 07



బీఆర్ఎస్ పార్టీ ప్రస్తుతం ఎదుర్కొంటున్న సంక్షోభం నుంచి గట్టెక్కేందుకు భారీ ఆపరేషన్ ఆకర్ష్‌కు తెరలేపింది. ప్రస్తుతం వరుస వలసలతో డీలా పడ్డ బీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్సాహం నింపడానికి, పార్టీకి ఇంకా భవిష్యత్ ఉందని చాటడానికి కేసీఆర్ ఒక భారీ చేరిక కోసం ప్రయత్నిస్తున్నారు. ఇందులో భాగంగానే ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో తిరుగులేని ఇమేజ్ ఉన్న సీనియర్ నేత జీవన్ రెడ్డి పేరు తెరపైకి వచ్చింది. ఆయన కాంగ్రెస్ కు రాజీనామా చేసి బీఆర్ఎస్ ఇచ్చిన ఆఫర్లకు సంతృప్తి చెంది.. ఆ పార్టీలో చేరేందుకు సిద్ధమయ్యారు.

**పాత పగలు కొత్త సమీకరణాలు**

జీవన్ రెడ్డి రాకను జగిత్యాల, కరీంనగర్ లోకల్ లీడర్లు ఎలా రిసీవ్ చేసుకుంటారన్నదే ఇప్పుడు అసలు ప్రశ్న. దశాబ్దాలుగా జగిత్యాలలో జీవన్ రెడ్డికి వ్యతిరేకంగా పోరాడి ఎదిగిన బీఆర్ఎస్ కేడర్, ఇప్పుడు ఆయనకే జై కొట్టాలంటే తలకిందులయ్యే పరిస్థితి. ఎల్ రమణ వంటి నేతలు ఇప్పటికే మౌనంగా ఉన్నారు. నిన్నటి వరకు బద్ధ శత్రువు గా చూసిన నేతను, నేడు సెక్రటరీ జనరల్ హోదాలో తమ నెత్తిన కూర్చోబెడితే, క్షేత్రస్థాయిలో పార్టీ కోసం పనిచేసిన నాయకులు మనస్తాపానికి గురై, ఇతర పార్టీల వైపు చూసే ప్రమాదం పొంచి ఉంది.

**జిల్లా నేతల అసంతృప్తి**


ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో గంగుల కమలాకర్, కొప్పుల ఈశ్వర్ వంటి సీనియర్ నేతలు పార్టీకి వెన్నెముకగా ఉన్నారు. ఒకవేళ జీవన్ రెడ్డికి పార్టీలో అత్యున్నత ప్రాధాన్యత ఇస్తే, ఈ సీనియర్ల ప్రాభవం తగ్గుతుందనే ఆందోళన వారి అనుచరుల్లో ఉంది. జగిత్యాల రాజకీయాలు ఎప్పుడూ వ్యక్తిగత ఆధిపత్య పోరుతోనే సాగుతుంటాయి. ఈ తరుణంలో జీవన్ రెడ్డి ఎంట్రీ ఇస్తే, జిల్లా వ్యాప్తంగా ఉన్న పాత బీఆర్ఎస్ నేతలు డీమోరలైజ్ అయ్యే అవకాశం ఉంది. అందలం ఎక్కించే వారు అపరిచితులు అయితే, అండగా ఉన్న వారు అన్యాయం అయిపోతారా అనే చర్చ ఇప్పటికే లోకల్ వాట్సాప్ గ్రూపుల్లో సాగుతోంది.

**వ్యూహం ఫలిస్తుందా? వికటిస్తుందా?**

రాజకీయాల్లో శాశ్వత శత్రువులు ఉండరనే సామెత ఉన్నప్పటికీ, హైపర్ లోకల్ రాజకీయాల్లో భావోద్వేగాలు కీలక పాత్ర పోషిస్తాయి. జీవన్ రెడ్డి వంటి మేధావి, సీనియర్ నేత పార్టీలోకి వస్తే బీఆర్ఎస్‌కు మేధోపరమైన బలం చేకూరుతుంది నిజమే కానీ, అది స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో పార్టీని చీల్చే అవకాశం కూడా ఉంది.

# తమిళనాడు ఎన్నికల్లో అత్యంత ధనిక అభ్యర్థి... ఆస్తుల విలువ రూ.5,863 కోట్లు!

మన దునియా,తమిళనాడు: ఏప్రిల్ 07



తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థుల్లో అత్యంత సంపన్నురాలు ఎవరో తేలిపోయింది. తిరుచిరాపల్లి జిల్లా లాల్‌గుడి నియోజకవర్గం నుంచి అన్నాడీఎంకే తరఫున పోటీ చేస్తున్న లీమా రోజ్ తన కుటుంబం మొత్తం ఆస్తుల విలువ రూ.5,863 కోట్లుగా ప్రకటించి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ మేరకు ఆమె తన నామినేషన్ అఫిడవిట్‌లో వివరాలు పొందుపరిచారు. అఫిడవిట్ ప్రకారం లీమా రోజ్ పేరిట రూ.139 కోట్ల చరాస్తులు, రూ.910 కోట్ల స్థిరాస్తులు ఉన్నాయి. ఆమె భర్త, ప్రముఖ వ్యాపారవేత్త అయిన మార్టిన్ పేరిట అత్యధికంగా ఆస్తులు ఉన్నాయి. ఆయనకు రూ.3,262 కోట్ల చరాస్తులు, రూ.887 కోట్ల స్థిరాస్తులు ఉన్నట్లు పేర్కొన్నారు. వీరి కుమారుడు జోస్ టైసన్ మార్టిన్ పేరిట కూడా రూ.225 కోట్ల చరాస్తులు, రూ.439 కోట్ల స్థిరాస్తులు ఉన్నాయి.

# నేరాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు సీపీ అంబర్ కిషోర్ ఝా

**పెండింగ్ కేసులపై సమగ్ర సమీక్ష వేగవంతమైన దర్యాప్తుకు ఆదేశాలు**

మన దునియా,రామగుండం: ఏప్రిల్ 07



రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్ అధికారుల నేర సమీక్షా సమావేశం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సమావేశంలో పెండింగ్ కేసులు, నిందితుల అరెస్టులు, దర్యాప్తులో ఉన్న కేసులు,వారెంట్ల అమలు,పోలీస్ సిబ్బంది పనితీరును సమగ్రంగా సమీక్షించారు. ఇప్పటివరకు నమోదైన కేసులు, పెండింగ్‌లో ఉన్న పాత కేసులపై సీపీ ప్రత్యేకంగా దృష్టి సారించారు. దర్యాప్తులో జాప్యానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకుని తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాధితులకు న్యాయం త్వరితగతిన అందేలా న్యాయాధికారులతో సమన్వయం పాటించాలని సూచించారు.దొంగతనాల నివారణ మరియు కేసుల ఛేదనపై సమీక్షిస్తూ, నేరస్తులను పట్టుకోవడంలో ఆధునిక సాంకేతికతను వినియోగించాలని ఆదేశించారు.రికవరీ శాతం పెంచి బాధితులకు వారి సొత్తును తిరిగి అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. చోరీలకు పాల్పడే వ్యక్తులపై హిస్టరీ షీట్లు తెరవాలని తెలిపారు. చోరీలు జరిగే ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని,ప్రజల భాగస్వామ్యంతో గ్రామాలు,కాలనీలు, వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు చేపట్టాలని సూచించారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన కెమెరాల పనితీరును స్టేషన్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రమాదాలకు గురయ్యే ప్రాంతాలను బ్లాక్ స్పాట్స్ గుర్తించి సంబంధిత శాఖలతో సమన్వయం పాటిస్తూ నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక "అరైవ్-అలైవ్" కార్యక్రమం ద్వారా ట్రాఫిక్ నిబంధనలపై ప్రజల్లో అవగాహన పెంచాలని పేర్కొన్నారు. మహిళలు, చిన్నారులు మరియు వృద్ధుల భద్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.పోలీస్ స్టేషన్లకు వచ్చే ప్రజలతో మర్యాదగా వ్యవహరించి,వారి ఫిర్యాదులపై తక్షణ స్పందన ఇవ్వాలని ఆదేశించారు. పెట్రోలింగ్ మరియు బ్లూ కోల్ట్స్ వాహనాలతో పోలీసులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు,జూదం మరియు ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశంలో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్,పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి, అడిషనల్ డీసీపీ అడ్మిన్ కె.శ్రీనివాస్, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్,జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్,స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, సీఐలు, ఇన్స్పెక్టర్లు,ఎస్ఐలు పాల్గొన్నారు.

# న్యాయవాది దారుణహత్య హత్యకు పాత కక్ష్యలే కారణమా..?

**న్యాయవాది తల్లిదండ్రులకూ గాయాలు**

మన దునియా,అన్నమయ్య జిల్లా:పీలేరు ఏప్రిల్ 07



అన్నమయ్య జిల్లా : పీలేరు నియోజకవర్గం పరిధిలోని కె.వి.పల్లి మండలంలో ఓ న్యాయవాది దారుణహత్యకు గురయ్యాడు. సోమవారం రాత్రి జరిగిన ఈ ఘటనలో న్యాయవాది తల్లిదండ్రులు కూడా గాయపడ్డారు. మంగళవారం న్యాయవాది తరపు కుటుంబ సభ్యుల కథనం మేరకు ఽ. వివరాలు ఇలా ఉన్నాయి. పీలేరు న్యాయస్థానంలో న్యాయవాదిగా పనిచేస్తున్న పూజారి ఎల్లయ్య (35) కె.వి పల్లి మండలం, తీతవగుంటపల్లి గ్రామ పంచాయతి, పాతవడ్డిపల్లిలో నివాసం ఉంటున్నారు. గుర్తుతెలియని దుండగులు సుమారు పదిమందికి పైగా న్యాయవాది ఇంటికి వచ్చి, తలుపులు పగలగొట్టి, లోనికి చొరబడ్డారు. ఆ శబ్దానికి నిద్ర మేల్కొన్న ఎల్లయ్య పై వారు రాళ్ళతో దాడి చేసి హతమార్చారు.అడ్డొచ్చిన అతని తల్లిదండ్రులు పూజారి వెంకటరమణ, రెడ్డమ్మ లను కూడా గాయపరిచారు. గాయపడినవారిని చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారని తెలిసింది. ఈ దాడికి పాత కక్షలే కారణం అయ్యుంటాయని గ్రామస్తులు కొందరు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మరికొందరు గ్రామంలో ఒకచోట ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను మరో చోటికి మార్చడంలో ఆ న్యాయవాది ప్రమేయం ఉందన్న అనుమానం కూడా కారణం అయ్యుండవచ్చున్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.రాత్రి సమయంలో జరిగిన ఈ దాడితో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సమాచారం అందుకున్న కె.వి.పల్లి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, అక్కడి పరిస్థితులను అదుపులోకి తీసుకువచ్చి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలుస్తోంది. న్యాయవాది హత్యకు పాల్పడిన వ్యక్తులెవరు, దాడి వెనుక ఉన్న అసలు కారణాలు ఏమిటన్న దానిపై పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. రాత్రి వేళలో చోటు చేసుకున్న ఈ హత్యా సంఘటన గ్రామ ప్రజలను భయాందోళనకు గురిచేసింది. మృతుడికి భార్య శ్రీలేఖ, ఎనిమిదేళ్ల కుమార్తె, ఐదేళ్ల కుమారుడు ఉన్నారు. ఈ ఘటనా సమయంలో మృతుడి భార్య తన పుట్టింటికి వెళ్ళినట్లు తెలుస్తోంది. మృతదేహాన్ని పోలీసులు శవ పరీక్ష నిమిత్తం పీలేరు ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. మంగళవారం ఉదయం విషయం తెలుసుకున్న స్థానిక న్యాయవాదులు కూడా పట్టణ ప్రాంతీయ ఆసుపత్రి వద్దకు చేరుకున్నారు. పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది.

# మోదీ, అశ్విని వైష్ణవ్, చంద్రబాబులకు కృతజ్ఞతలు తెలిపిన పవన్ కల్యాణ్

మన దునియా,ఆంధ్రప్రదేశ్:ఏప్రిల్ 07



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కల్యాణ్ చేసిన కృషి ఫలించింది. చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాముఖ్యత కలిగిన పిఠాపురం రైల్వే స్టేషన్‌కు మహర్దశ పట్టనుంది. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్' పరిధిలోకి పిఠాపురం స్టేషన్‌ను చేర్చుతూ రైల్వే మంత్రిత్వ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. స్టేషన్ అభివృద్ధి, ఆధునికీకరణ పనుల కోసం రూ. 37.25 కోట్లను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ నిధులతో పిఠాపురం స్టేషన్ రూపురేఖలు పూర్తిగా మారిపోనున్నాయి.కొద్ది నెలల క్రితం తన ఢిల్లీ పర్యటనలో భాగంగా, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పిఠాపురం రైల్వే స్టేషన్ అభివృద్ధి ఆవశ్యకతను ఆయనకు సమగ్రంగా వివరించారు. పురాణ ప్రాధాన్యం ఉన్న పిఠాపురం పట్టణానికి దేశంలోని సుదూర ప్రాంతాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో యాత్రికులు వస్తుంటారని, వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందని పవన్ కల్యాణ్ నొక్కిచెప్పారు. అమృత్ భారత్ పథకం కింద స్టేషన్‌ను అభివృద్ధి చేస్తే యాత్రికులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని ఆయన విజ్ఞప్తి చేశారు.నిజానికి, పిఠాపురం రైల్వే స్టేషన్ అభివృద్ధిపై పవన్ కల్యాణ్ మొదటి నుంచి ప్రత్యేక దృష్టి సారించారు. గతంలో పిఠాపురంలో పర్యటించినప్పుడు ఆయన క్షేత్రస్థాయిలో స్టేషన్‌ను పరిశీలించారు. ఆ సమయంలో స్టేషన్ పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటం, దుర్గంధం వెదజల్లడం గమనించి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. వెంటనే పరిసరాలను శుభ్రం చేయాలని అక్కడికక్కడే అధికారులను ఆదేశించారు. ఆనాడే స్టేషన్ రూపురేఖలు మార్చాలని ఆయన నిశ్చయించుకున్నారు.పవన్ కల్యాణ్ అభ్యర్థన పట్ల కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ సానుకూలంగా స్పందించి నిధులు మంజూరు చేయడంతో, ఇక పిఠాపురం స్టేషన్ సర్వాంగ సుందరంగా ముస్తాబు కానుంది. ఈ నిధులతో స్టేషన్ ప్రధాన భవనం, ముఖద్వారం నిర్మాణం, ప్లాట్‌ఫారమ్‌ల అభివృద్ధి, కొత్త షెల్టర్ల ఏర్పాటు వంటి పనులు చేపట్టనున్నారు. వీటితో పాటు దివ్యాంగుల కోసం ప్రత్యేక సౌకర్యాలతో కూడిన విశ్రాంతి గది, అత్యాధునిక టాయిలెట్లు, మెరుగైన డ్రైనేజీ వ్యవస్థ, కేబులింగ్ పనులను కూడా పూర్తి చేయనున్నారు.ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. తాను అడిగిన వెంటనే పిఠాపురం రైల్వే స్టేషన్ అభివృద్ధికి ఆమోదం తెలిపి, నిధులు మంజూరు చేసినందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి, తక్షణం స్పందించిన రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, పిఠాపురం నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం మద్దతు ఇస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు కూడా పవన్ కల్యాణ్ ధన్యవాదాలు తెలియజేశారు.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం
ఏప్రిల్ । బుధవారం । 8 । 2026


# నేరాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు సీపీ అంబర్ కిషోర్ ఝా

**పెండింగ్ కేసులపై సమగ్ర సమీక్ష వేగవంతమైన దర్యాప్తుకు ఆదేశాలు**

**మన దునియా మంచిర్యాల జిల్లా ఏప్రిల్:07.**

రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్ అధికారుల నేర సమీక్షా సమావేశం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సమావేశంలో పెండింగ్ కేసులు, నిందితుల అరెస్టులు, దర్యాప్తులో ఉన్న కేసులు,వారెంట్ల అమలు,పోలీస్ సిబ్బంది పనితీరును సమగ్రంగా సమీక్షించారు. ఇప్పటివరకు నమోదైన కేసులు, పెండింగ్‌లో ఉన్న పాత కేసులపై సీపీ ప్రత్యేకంగా దృష్టి సారించారు. దర్యాప్తులో జాప్యానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకుని తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాధితులకు న్యాయం త్వరితగతిన అందేలా న్యాయాధికారులతో సమన్వయం పాటించాలని సూచించారు.దొంగతనాల నివారణ మరియు కేసుల ఛేదనపై సమీక్షిస్తూ, నేరస్తులను పట్టుకోవడంలో ఆధునిక సాంకేతికతను వినియోగించాలని ఆదేశించారు.రికవరీ శాతం పెంచి బాధితులకు వారి సొత్తును తిరిగి అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. చోరీలకు పాల్పడే వ్యక్తులపై హిస్టరీ షీట్లు తెరవాలని తెలిపారు. చోరీలు జరిగే ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని,ప్రజల భాగస్వామ్యంతో గ్రామాలు,కాలనీలు, వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు చేపట్టాలని సూచించారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన కెమెరాల పనితీరును స్టేషన్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రమాదాలకు గురయ్యే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్స్) గుర్తించి సంబంధిత శాఖలతో సమన్వయం పాటిస్తూ నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక "అరైవ్-అలైవ్" కార్యక్రమం ద్వారా ట్రాఫిక్



నిబంధనలపై ప్రజల్లో అవగాహన పెంచాలని పేర్కొన్నారు. మహిళలు, చిన్నారులు మరియు వృద్ధుల భద్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.పోలీస్ స్టేషన్లకు వచ్చే ప్రజలతో మర్యాదగా వ్యవహరించి,వారి ఫిర్యాదులపై తక్షణ స్పందన ఇవ్వాలని ఆదేశించారు. పెట్రోలింగ్ మరియు బ్లూ కోల్ట్స్ వాహనాలతో పోలీసులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు,జూదం మరియు ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశంలో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్,పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి, అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె.శ్రీనివాస్, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్,జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్,స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, సీఐలు, ఇన్స్పెక్టర్లు,ఎస్ఐలు పాల్గొన్నారు.

# ఫేక్ ప్రిడిక్షన్‌లను నమ్మొద్దు.. జాగ్రత్త: సీపీ సజ్జనార్

**మన దునియా,హైదరాబాద్, ఏప్రిల్ 7:**


ఐపీఎల్ మ్యాచ్‌ల పేరుతో ఆన్‌లైన్ బెట్టింగ్ మోసాలు పెరిగిపోతున్నాయని... ఈ ఉచ్చులో పడవద్దని హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సజ్జనార్ హెచ్చరిక జారీ చేశారు. ఆన్‌లైన్ బెట్టింగ్‌పై సామాజిక మాధ్యమం ఎక్స్‌లో సీపీ స్పందించారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో ఫేక్ క్రికెట్ ప్రిడిక్షన్ ఛానెల్స్ దందా చేస్తున్నాయని.. టాస్, మ్యాచ్ ఫలితాలు ముందే చెబుతామని అమాయకులను బెట్టింగ్ ఉచ్చులోకి లాగుతూ మోసం చేస్తున్నాయని సీపీ తెలిపారు. ఇన్‌ఫ్లుయెన్సర్లు కూడా ఈ అసత్య ప్రచారాల్లో పాల్గొంటున్నారని అన్నారు.ఈ ఫేక్ ప్రిడిక్షన్ ఛానెల్స్.. ముందుగా ఎన్‌రోల్ చేయించి, తర్వాత బెట్టింగ్ యాప్‌ల లింకులు పంపి మోసం చేస్తున్నాయని సజ్జనార్ అన్నారు. బెట్టింగ్ వల్ల కష్టపడి సంపాదించిన డబ్బును అమాయకులు కోల్పోతున్నారని ఆయన చెప్పారు. ఫేక్ ప్రిడిక్షన్‌లను ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మొద్దని సీపీ హెచ్చరించారు. ఫేక్ ప్రిడిక్షన్లు, బెట్టింగ్‌లపై హైదరాబాద్ సైబర్ క్రైమ్ విభాగం కఠిన చర్యలు తీసుకుంటుందని సీపీ తెలిపారు.ఇప్పటివరకు 494 పెయిడ్ యాడ్స్‌ను సైబర్ క్రైమ్ పోలీసులు బ్లాక్ చేశారని సీపీ చెప్పారు. సోషల్ మీడియాలో 129 ఫేక్ ప్రొఫైళ్లను




తొలగించారన్నారు. బెట్టింగ్ యాప్‌లపై నిరంతర నిఘా ఉంటుందని స్పష్టం చేశారు. మోసపూరిత యాడ్స్ కనిపిస్తే వెంటనే రిపోర్ట్ చేయాలని ప్రజలను సీపీ కోరారు. సైబర్ మోసం జరిగితే వెంటనే 1930కి ఫోన్ చేయాలని లేదా cybercrime.gov.ఇన వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు..

# ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయి అవార్డులు



**హుజురాబాద్ రూరల్ 108 సిబ్బందికి గౌరవం**

**ఉత్తమ జుమీగా రొంటాల సురేష్, ఉత్తమ పైలట్‌గా సుంకరి అశోక్ రెడ్డి ఎంపిక**

**మన దునియా ప్రతినిధి బచ్చల శ్రీకాంత్, కమలపూర్**

ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో తెలంగాణ ప్రభుత్వం ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా హుజురాబాద్ రూరల్ 108 అంబులెన్స్ సిబ్బందికి రాష్ట్రస్థాయి ఉత్తమ అవార్డులు లభించాయి.హుజురాబాద్ రూరల్ 108 అంబులెన్స్‌లో విధులు నిర్వహిస్తున్న ఈఎంటీ రొంటాల సురేష్ కు రాష్ట్ర స్థాయి ఉత్తమ జుమీ అవార్డు లభించగా, అదే వాహనానికి చెందిన పైలట్ సుంకరి అశోక్ రెడ్డి కు ఉత్తమ పైలట్ అవార్డు ప్రకటించడం జరిగింది.ఈ అవార్డులను తెలంగాణ డిప్యూటీ సీఎం, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర నరసింహ, ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టియానో, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ సంగీత,హైదరాబాద్ కలెక్టర్, చేతుల మీదుగా అందజేశారు. అత్యవసర వైద్య సేవల్లో విశేష సేవలు అందిస్తూ ప్రజల ప్రాణాలను కాపాడుతున్నందుకు వీరిని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి సత్కరించింది.ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ భూమా నాగేందర్, జిల్లా ప్రోగ్రాం మేనేజర్ సయ్యద్ ఇమ్రాన్ లు అవార్డు గ్రహీతలను అభినందిస్తూ, 108 సేవల ద్వారా ప్రజలకు ఇంకా మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు. ప్రజల ప్రాణాలను కాపాడే 108 సేవల్లో విశేష ప్రతిభ కనబరిచిన హుజురాబాద్ సిబ్బందికి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

# గోదావరిలో మునిగి రెండు రోజులకు దొరికిన మృతదేహం

**మంగపేట ఏప్రిల్ 07 మన దునియా న్యూస్**



ములుగు జిల్లా మంగపేట మండలం బుచ్చంపేట గ్రామానికి చెందిన చిలుకూరి వెంకన్న స్వరూపలు హైదరాబాద్ లో బ్రతుకు దెరువు కోసం వెళ్లినారు. వారికి ఒక కుమార్తె కుమారుడు చిలుకూరి రాజుకుమార్ వాట్సాప్ ద్వారా తల్లి దండ్రులకు మెసేజ్ లొకేషన్ చేసి నేను చనిపోతున్న పెట్టి పోదుమూరు గోదావరిలో నిన్నటి రోజున దూకినారు అక్కడ ఉన్నటువంటి కొంతమంది స్థానికులు వెంటనే పోలీస్ లకు సమాచారం అందించారు. వెంటనే పోలీసులు గోదావరిలో గాలింపులు చేయగా దొరకలేదు. ఈ రోజు వారి కుటుంబ సభ్యులు గోదావరికీ వచ్చి రోదిస్తుండగా 8 గంటల సమయం లో మృత దేహం కనబడింది వెంటనే పడవ ద్వారా వెళ్ళి ఆ మృత దేహాన్ని బయటికి తీసుకొని రావడం జరిగింది. రాజుకుమార్ హైదరాబాద్ లో ప్రైవేట్ కళాశాలలో బిఎస్సి నర్సింగ్ చేస్తున్నారు చనిపోతున్నాను అని వాట్సాప్ గ్రూప్ లలో పెట్టారు చాలా సార్లు సూసైడ్ చేసుకోవాలి అనిపించింది కానీ నేను ఫ్యామిలీకి చెప్పుకోలేక ఫ్రెండ్స్ కి చెప్పుకునే వాడిని వాళ్ళు నా బాధను అర్థం చేసుకునేవారు కానీ మా ఫ్యామిలీ మాత్రం అర్థం చేసుకునే వారు కాదు ఎప్పుడు నన్ను తిడుతూనే ఉండేవారు అని కొన్ని వాట్సాప్ గ్రూప్ లలో పెట్టడం జరిగింది

# అజాగ్రత్తగా వాహనాలు నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు: డీజీపీ శివధర్ రెడ్డి

**మన దునియా,హైదరాబాద్: ఏప్రిల్ 07**




అజాగ్రత్తగా వాహనాలు నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని, రోడ్ సేఫ్టీ అన్నిటికన్నా ముఖ్యమని తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి వ్యాఖ్యానించారు. సురక్షిత డ్రైవింగే అన్ని విధాలుగా మేలని పేర్కొన్నారు. ఈరోజు(మంగళవారం) వెంకటాపురం మండల కేంద్రంలో అరీవ్ అలైవ్ కార్యక్రమానికి డీజీపీ శివధర్ రెడ్డి, ఎస్ఐబీ చీఫ్ సుమతి హాజరయ్యారు. ఈ సందర్భంగా రహదారి భద్రత రూల్స్ పాటిస్తామని ప్రమాణం చేయించారు.అనంతరం డీజీపీ శివధర్ రెడ్డి మాట్లాడారు. హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనం నడపొద్దని వాహనదారులకు సూచించారు. కారు బెల్ట్ పెట్టుకోకుండా డ్రైవింగ్ చేయొద్దని అన్నారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపి ప్రాణం మీదకు తెచ్చుకోవద్దని సూచించారు. హెల్మెట్ లేకపోవడం వల్లే 75 శాతం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని.. 18 ఏళ్ల నుంచి 40 సంవత్సరాల వారే ఈ ప్రమాదాల బారిన పడుతున్నారని డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు.అంతకుముందు ములుగు జిల్లాలోని వెంకటాపురం మండలం పామునూరు అటవీ ప్రాంతంలో పోలీస్ ఔట్ పోస్ట్, ఇంటలిజెన్స్ కో ఆర్డినేషన్ సెంటర్‌ను డీజీపీ శివధర్ రెడ్డి, ఐబీ చీఫ్ సుమతి, ప్రిన్సిపాల్ చీఫ్ ఫారెస్ట్ కన్జర్వేటర్ సువర్ణ, సీఆర్పీఎఫ్ అధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా డీజీపీ శివధర్ రెడ్డి మాట్లాడారు. కర్రెగుట్టల్లో రోడ్లు వేయడం శుభపరిణామమని పేర్కొన్నారు. అభివృద్ధి జరగాలంటే రోడ్ల నిర్మాణం జరగాలని చెప్పుకొచ్చారు. కొన్ని కారణాల వల్ల ఇక్కడ అభివృద్ధి నిలిచిపోయిందన్నారు. తీవ్రవాద ప్రాంతంలో ఇంత త్వరగా రోడ్లు వేయడం అభినందనీయమని అన్నారు. రోడ్లు వేయడంతోనే ఈ ప్రాంత అభివృద్ధి సాధ్యమవుతుందని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు..

# పూర్ణచందర్రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ



**మన దునియా (ప్రతినిధి శరత్) ఏప్రిల్: 07.**

మంచిర్యాల జిల్లా జన్నారం మండలం పొనకల్ పట్టణ ప్రాంతానికి ప్రతి మంగళవారం వారసంతా ఉన్న నేపద్యం లో మండలం నుండి చాలా మంది ప్రజలు మండల కేంద్రానికి రావడం జరుగుతుంది ఎండలు ఎక్కువగా ఉన్న నేపద్యం లో ప్రతి మంగళవారం పూర్ణచందర్రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మజ్జిగ పంపిణీ కార్యక్రమం జరుగుతుంది వేసవి నుండి ప్రజలకు కొంత ఊరట లభించే ఉదేశ్యం తో మజ్జిగ పంపిణీ చేస్తున్నారు పీసీర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముడుగు ప్రవీణ్.ఈ కార్యక్రమంలో అప్పల జలపతి, నోముల రాజ్ కుమార్, చింతల సతీష, ప్రముఖులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

# లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన వ్యవసాయ విశ్వవిద్యాలయ డీన్

### విత్తన కంపెనీ లైసెన్స్ పేరుతో రూ.1.25 లక్షలు డిమాండ్ రెడ్ హ్యాండెడ్‌గా అరెస్ట్

**మన దునియా,హైదరాబాద్: ఏప్రిల్ 07**



అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు నిర్వహించిన దాడుల్లో వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన అసోసియేట్ డీన్ లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడిన ఘటన వెలుగులోకి వచ్చింది. విత్తన కంపెనీకి లైసెన్స్ మంజూరు చేయడానికి రూ. 1.25 లక్షలు లంచం డిమాండ్ చేసి స్వీకరిస్తున్న సమయంలో అధికారులకు చిక్కారు.ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కళాశాలలో అసోసియేట్ డీన్‌గా పనిచేస్తున్న మంతని గోవర్ధన్, విత్తన కంపెనీ లైసెన్స్ మంజూరు చేయడంలో జాప్యం చేస్తూ బాధితుడిని ఇబ్బందులకు గురిచేశారని సమాచారం. బాధితుడు మార్చి 2025లో లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ, ఫైల్‌ను ముందుకు కదిలించకుండా అధికారులు ఆలస్యం చేయడంతో చివరకు అసోసియేట్ డీన్‌ను ఆశ్రయించాడు.ఈ సందర్భంగా గోవర్ధన్ మొత్తం రూ. 1.25 లక్షలు లంచంగా ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది. మొదటగా బాధితుడు రూ. 25 వేల రూపాయలను యూపీఐ ద్వారా చెల్లించగా, మిగిలిన రూ. 1 లక్షను నగదుగా ఇవ్వాలని ఆయనపై ఒత్తిడి తీసుకువచ్చినట్లు ఆరోపణలు ఉన్నాయి. దీనితో బాధితుడు ఏసీబీ అధికారులను సంప్రదించి ఫిర్యాదు చేశాడు.ఫిర్యాదు ఆధారంగా మంగళవారం ఏసీబీ అధికారులు పన్నిన ఉచ్చులో గోవర్ధన్ లంచం స్వీకరిస్తున్న సమయంలో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనంతరం ఆయనను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం రిమాండ్‌కు తరలించింది.అదే సమయంలో ఎల్బీనగర్‌లోని ఆయన నివాసంలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. ఈ ఘటనతో వ్యవసాయ విశ్వవిద్యాలయ వర్గాల్లో కలకలం రేగింది. అవినీతి చర్యలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని అధికారులు స్పష్టం చేస్తున్నారు.

# చీజ్ ఆరోగ్యానికి ఎంత మంచిదంటే..?

చీజ్ తో తయారు చేసే ఆహార పదార్థాలు ఎంతో రుచిగా ఉంటాయి. ఇంకా అలాగే చీజ్ కూడా మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. చీజ్ ను తగిన మోతాదులో తీసుకోవడం వల్ల మనం చాలా ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. ఈ చీజ్ ను మితంగా తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. చీజ్ లో క్యాల్షియం చాలా ఎక్కువగా ఉంటుంది. ఇది ఎముకలను ధృడంగా ఇంకా ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. చీజ్ ను తీసుకోవడం వల్ల ఎముకలు



గుల్లబారడం ఇంకా ఎముకల పగుళ్లు వంటి సమస్యలు రాకుండా ఉంటాయి.చీజ్ లో ప్రోటీన్ అనేది ఎక్కువగా ఉంటుంది. కండరాలను ఆరోగ్యంగా ఉంచడంలో, దేహ పుష్టికి ప్రోటీన్ అనేది ఎంతో సహాయపడుతుంది. అంతేకాకుండా చీజ్ లో విటమిన్ బి12, విటమిన్ ఎ, ఫాస్ఫరస్ ఇంకా జింక్ వంటి ఎన్నో పోషకాలు ఉన్నాయి. ఇవి సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించడంలో, శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడంలో, చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో ఇలా చాలా రకాలుగా సహాయపడతాయి. అలాగే బరువు తగ్గడంలో కూడా చీజ్ మనకు సహాయపడుతుంది. ఈ చీజ్ లో క్యాలరీలు, ప్రోటీన్, కొవ్వు పదార్థాలు ఎక్కువగా ఉన్నప్పటికి దీనిని కొద్ది మోతాదులో తీసుకోగానే కడుపు నిండిన భావన కలుగుతుంది.ఇంకా చీజ్ ను తీసుకోవడం వల్ల త్వరగా ఆకలి వేయకుండా ఉంటుంది. అందువల్ల మనం ఇతర ఆహారాలను తక్కువగా తీసుకుంటాము.ఇంకా అలాగే కొన్ని రకాల చీజ్ లు ప్రోబయాటిక్స్ ను ఎక్కువగా కలిగి ఉంటాయి. ఇవి పొట్ట ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఇంకా జీర్ణక్రియ సాఫీగా సాగేలా చేయడంలో దోహదపడతాయి. ఈ విధంగా చీజ్ మన ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుందని దీనిని తగిన మోతాదులో తీసుకోవడం వల్ల మనం సంపూర్ణ ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.కాబట్టి ఖచ్చితంగా చీజ్ ని తినండి. అనేక ఆరోగ్య ప్రయోజనాలని పొందండి.

# వెల్లుల్లి పరిమితి దాటి తింటే అనారోగ్య సమస్యలు తప్పవు

వెల్లుల్లిని ఆయుర్వేదం ప్రకారం సర్వ రోగ నివారిణిగా పిలుస్తారు. ముఖ్యంగా వెల్లుల్లి లేకుండా ఏ భారతీయ వంటకం ఉండదంటే అతిశయోక్తి కానేకాదు. వెల్లుల్లి కేవలం రుచి కోసమే కాకుండా..ఆరోగ్యపరంగా కూడా చాలా లాభదాయకం. ప్రతి భారతీయుని కిచెన్‌లో తప్పకుండా లభించే పదార్థం వెల్లుల్లి, సాధారణంగా వెల్లుల్లిని తాలింపు కోసం లేదా వంటల రుచి కోసం ఉపయోగిస్తుంటారు. అయితే అంతకుమించిన ఆరోగ్య ప్రయోజనాలు వెల్లుల్లిలో దాగున్నాయి. అందుకే తల్లి చేసే మేలు వెల్లుల్లి కూడా చేయదంటారు. కానీ వెల్లుల్లిని మోతాదుకు మించి తినకూడదంటారు. పరిమితి దాటితే వెల్లుల్లితో అనర్థాలే ఎక్కువ. ఆ వివరాలు మీ కోసం..వెల్లుల్లిని ఆయుర్వేద శాస్త్రంలో ఆరోగ్య ఖజానాగా పిలుస్తారు. ఎందుకంటే వెల్లుల్లిలోని పోషక పదార్థాలు చాలా ఎక్కువ. ఇందులో విటమిన్ బి1, కాల్షియం, కాపర్, పొటాషియం, ఫాస్ఫరస్, ఐరన్ వంటి న్యూట్రియంట్లు ఉన్నాయి. అయితే మోతాదు దాటకూడదు. వెల్లుల్లి మోతాదు దాటి తినడం వల్ల ఛాతీలో మంట సమస్య ఏర్పడుతుంది. దీనికి కారణం వెల్లుల్లిలో ఎసిడిక్ కాంపౌండ్ ఎక్కువగా ఉండటం. ఈ మంట చాలా సందర్భాల్లో భరించలేకుండా ఉంటుంది.వెల్లుల్లితో రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. అందుకే లో బీపీ రోగులు వెల్లుల్లి తీసుకోకూడదు. వెల్లుల్లి అతిగా తీసుకుంటే హైపర్ టెన్షన్ సమస్య ఏర్పడవచ్చు. శరీరంలో విపరీతమైన అలసట ఉంటుంది. వెల్లుల్లి స్వభావం వేడి చేసేది కావడంతో వేసవిలో వెల్లుల్లికి దూరంగా ఉండాలి. చలి సంబంధిత సమస్యలున్నప్పుడు వెల్లుల్లి తినడం చాలామందికి అలవాటు. ఆరోగ్యానికి ఎంతమంచిదైనా సరే రోజుకు 1-2 రెమ్మలకు మించి తినకూడదు. అదే పనిగా వెల్లుల్లి తింటే నోటి దుర్వాసన కూడా వస్తుంది.

# మావోయిస్టుల రహిత ప్రాంతంగా కర్రెగుట్టలు: డిజిపి శివధర్ రెడ్డి

**మన దునియా,వెంకటాపురం ములుగు:ఏప్రిల్ 07**

ప్రకృతి సౌందర్యానికి నిలయమైన ములుగు జిల్లాలోని కర్రేగుట్టల ప్రాంతం మావోయిస్టుల రహిత ప్రాంతంగా అవతరించిందని రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి .శివధర్ రెడ్డి ప్రకటించారు. మంగళవారం జిల్లాలో పర్యటించిన ఆయన, పామునూరు వద్ద పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి గిరిజన ప్రాంతాల ప్రగతికి బాటలు వేశారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ... కర్రేగుట్టలపై మావోయిస్టుల ప్రభావం శూన్యమని, ప్రభుత్వం మరియు పోలీసు యంత్రాంగం ఎల్లవేళలా గుత్తికోయ ప్రజలకు అండగా ఉంటూ వారి సామాజిక, ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తాయని భరోసా ఇచ్చారు. అందులో భాగంగానే పామునూరుకు చెందిన ఏడు కుటుంబాల ఉమ్మడి ఉపాధి కోసం ఒక ఆటోను, ఒక ద్విచక్ర వాహనాన్ని అందజేయడంతో పాటు వారికి నెలకు సరిపడా నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. అటవీ సంపద, ప్రకృతి అందాలతో అలరారుతున్న కర్రేగుట్టలను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు సన్నాహాలు చేస్తున్నామని, ఇక్కడికి వచ్చే పర్యాటకులకు పూర్తిస్థాయి రక్షణ కల్పించే లక్ష్యంతో పోలీస్ ఔట్‌పోస్ట్ నిర్మాణానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. పాలనలో పారదర్శకత, వేగవంతమైన అభివృద్ధి కోసం అటవీ, రెవెన్యూ, సీఆర్పీఎఫ్ మరియు పోలీస్ శాఖల మధ్య మెరుగైన సమన్వయాన్ని పెంచేందుకు ఒక ప్రత్యేక సమన్వయ కేంద్రాన్ని కూడా ఆయన ప్రారంభించారు. అనంతరం వెంకటాపురం పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా "అరైవ్ అలైవ్" అనే అవగాహన కార్యక్రమానికి డిజిపి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సుమారు 3000 మంది పాల్గొన్న ఈ సభలో డిజిపి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని, ప్రాణాల కంటే ఏదీ మిన్న కాదని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా 200 మంది వాహనదారులకు హెల్మెట్లను పంపిణీ చేయడంతో పాటు, పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి, వాహనదారుల ఆరోగ్య భద్రతపై ఆరా తీశారు.డిజిపి బి.శివధర్ రెడ్డి పామునూరులోని సీఆర్పీఎఫ్ 39వ బెటాలియన్ ఫార్వర్డ్ ఆపరేటింగ్ బేస్ (ఎఫ్ఓబీ)ని సందర్శించారు. అక్కడ విధుల్లో ఉన్న జవాన్లతో ఆయన ముఖాముఖి మాట్లాడి, వారి యోగక్షేమాలను



అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ.. మారుమూల ప్రాంతాల్లో జవాన్లు అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ముఖ్యంగా కర్రెగుట్టలు వంటి కొండ ప్రాంతాల్లో వ్యూహాత్మక పట్టు సాధించడానికి, మావోయిస్టు రహిత ప్రాంతంగా కొనసాగించడానికి రాష్ట్ర పోలీస్, సీఆర్‌పీఎఫ్ బలగాల మధ్య నిరంతర సమన్వయం అవసరమని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రాంతంలో దీర్ఘకాలిక భద్రతను పటిష్టం చేయడమే ధ్యేయంగా పనిచేయాలని సూచించారు.

మొరమురులో మహిళా నర్సరీ ప్రారంభం

**అటవీ పెంపకంలో మహిళల భాగస్వామ్యం భేష్**

అనంతరం మొరమురు గ్రామంలో మహిళల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక నర్సరీని డీజీపీ శివధర్ రెడ్డి, రాష్ట్ర పిసిసిఎఫ్ సువర్ణతో కలిసి ప్రారంభించారు. అటవీ విస్తరణలో మహిళలను భాగస్వాములను చేయడం ద్వారా వారికి స్థిరమైన జీవనోపాధి కల్పించడమే ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశమని వారు పేర్కొన్నారు. నర్సరీ కార్యకలాపాల ద్వారా మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడంతో పాటు పర్యావరణ పరిరక్షణలో కీలక పాత్ర పోషించాలని వారు ఆకాంక్షించారు. జిల్లా ఎస్పీ సుధీర్ ఆర్ కేకన్ సమన్వయంలో జరిగిన ఈ పర్యటనలో పీసీసీఎఫ్ సువర్ణ, గ్రేహౌండ్స్ అడిషనల్ డిజిపి అనిల్ కుమార్, ఎస్ఐబి ఐ జి పి సుమతి, సిఆర్పీఎఫ్ ఐజీ విక్రమ్, ఏటూరునాగారం ఏఎస్పీ మనన్ భట్ తదితరులు పాల్గొన్నారు.

# కొలెస్ట్రాల్ ఉన్న వారు నెయ్యి తినవచ్చా..?

నెయ్యి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. నెయ్యిలో పోషకాలతో పాటు ఔషధ గుణాలు పుష్కలంగా దాగున్నాయి.. నెయ్యి తీసుకోవడం వల్ల శరీరానికి అనేక ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. నెయ్యిలో అనేక విటమిన్లు, కాల్షియం, పొటాషియం ఉన్నాయి. ఇది కాకుండా, నెయ్యిలో ఆరోగ్యకరమైన కొవ్వులు కూడా ఉన్నాయి. నెయ్యి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. నెయ్యిలో పోషకాలతో పాటు ఔషధ గుణాలు పుష్కలంగా దాగున్నాయి.. నెయ్యి తీసుకోవడం వల్ల శరీరానికి అనేక ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. నెయ్యిలో అనేక విటమిన్లు, కాల్షియం, పొటాషియం ఉన్నాయి. ఇది కాకుండా, నెయ్యిలో ఆరోగ్యకరమైన కొవ్వులు కూడా ఉన్నాయి. శరీరానికి శక్తి రావాలంటే నెయ్యి తినాలని నిపుణులు చెబుతున్నారు. నెయ్యి జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.. చర్మం, జుట్టు సమస్యలను కూడా నయం చేస్తుంది. నెయ్యి పోషకాలకు పవర్ హౌస్‌గా పేర్కొంటారు. శరీరానికి ఎంతో అవసరమైన విటమిన్-ఎ, విటమిన్-ఇ, విటమిన్-బి విటమిన్ కే తోపాటు విటమిన్ డి పుష్కలంగా ఉంటాయి.. అంతేకాకుండా.. ఒమేగా -3, ఒమేగా-6 వంటి ఫ్యాటీ యాసిడ్స్, యాంటీ ఆక్సిడెంట్లు, లినోలిక్, బ్యుటిరిక్ యాసిడ్స్ వంటి పోషకాలు ఉన్నాయి. నెయ్యిలో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. అయితే, ప్రస్తుత కాలంలో కొలెస్ట్రాల్‌తోపాటు ఎన్నో అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి.. ఇలాంటి పరిస్థితుల్లో కొలెస్ట్రాల్ సమస్యలు ఉన్నవారు నెయ్యిని తినవచ్చా.. లేదా..? తింటే ఏమవుతుంది..? ఒకవేళ తింటే ఎంత తినాలి.. అనే ప్రశ్నలు సాధారణంగా ప్రతి ఒక్కరినీ వెంటాడుతున్నాయి. ఆయుర్వేదంలో ఔషధ వినియోగం: నెయ్యిలోని పోషకాలు, విశిష్ట లక్షణాల కారణంగా ఆయుర్వేదంలో ఔషధంగా ఉపయోగిస్తారు. నెయ్యి శరీరంలో మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతూ చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుందని పేర్కొంటున్నారు ఆయుర్వేద నిపుణులు..కొలెస్ట్రాల్ సమస్య ఉన్నవారు కూడా నెయ్యి తినవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు.. అయితే.. రోజుకు కేవలం 2 నుంచి 3 స్పూన్లు నెయ్యి మాత్రమే తీసుకోవడం మంచిది.. అంతకు మించి నెయ్యి తీసుకోకూడదని పేర్కొంటున్నారు.కాబట్టి శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పెరగకుండా జాగ్రత్తపడాలి. చెడు కొలెస్ట్రాల్ పెరగడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయని పేర్కొంటున్నారు.. కొలెస్ట్రాల్ ఉన్నవారు ముందుగా వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించుకుని.. వారి సూచనల ప్రకారం.. నెయ్యిని తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.



# ఐపీఎల్ టికెట్ల మోసం: టెక్కీకి రూ.1.46 లక్షల టోకరా



ఐపీఎల్‌కు ఉన్న విపరీతమైన క్రేజ్‌ను సైబర్ నేరగాళ్లు సొమ్ము చేసుకుంటున్నారు. బెంగళూరులో జరిగిన ఓ ఘటనే ఇందుకు నిదర్శనం. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ), చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే) మధ్య జరిగిన మ్యాచ్ టికెట్లు ఇప్పిస్తానని నమ్మించి, ఓ టెక్కీ నుంచి ఏకంగా రూ. 1.46 లక్షలు కాజేశాడో కేటుగాడు.బెంగళూరులోని బి. నారాయణపురకు చెందిన 25 ఏళ్ల బాధితుడు ఈ మోసంపై మహదేవపుర పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వివరాల ప్రకారం, ఇన్‌స్టాగ్రామ్‌లో సుమిత్ బిస్వాల్ అనే వ్యక్తి తనను చిన్నస్వామి స్టేడియం టికెట్ కౌంటర్‌లో సీనియర్ సూపర్‌వైజర్‌గా పరిచయం చేసుకున్నాడు. మొదట రెండు టికెట్లను రూ. 3,700 చొప్పున ఇస్తానని ఒప్పందం కుదుర్చుకున్నాడు.ఆ తర్వాత అసలు మోసం మొదలుపెట్టాడు. రీఫండబుల్ సెక్యూరిటీ డిపాజిట్, అదనపు ఐడీ కార్డులు, ఫుడ్ కూపన్లు అంటూ రకరకాల సాకులు చెప్పి విడతలవారీగా డబ్బులు వసూలు చేశాడు. బాధితుడు తన బ్యాంకు ఖాతా లిమిట్ అయిపోవడంతో, తల్లి ఖాతా నుంచి కూడా డబ్బు బదిలీ చేశాడు. నమ్మకం కోసం ఫేక్ ఈ-మెయిల్ కన్ఫర్మేషన్ పంపి, స్టేడియం గేట్ నెం.10 వద్దకు వస్తే టికెట్లు అందుతాయని చెప్పాడు. అయితే, ఎంతసేపటికీ టికెట్లు రాకపోవడంతో తాను మోసపోయినట్లు గ్రహించిన బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఐపీఎల్ వంటి ఈవెంట్ల టికెట్లను అధికారిక వెబ్‌సైట్లు లేదా యాప్‌ల ద్వారా మాత్రమే కొనుగోలు చేయాలని, సోషల్ మీడియాలో వచ్చే ఆఫర్లను నమ్మవద్దని పోలీసులు ప్రజలకు సూచిస్తున్నారు.

# సిడ్నీలో డేవిడ్ వార్నర్ అరెస్ట్.. ఎందుకంటే?




ఆస్ట్రేలియా క్రికెటర్ డేవిడ్ వార్న్‌ను సిడ్నీ పోలీసులు అరెస్టు చేశారు. మద్యం తాగి వాహనం నడిపిన కేసులో పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు ఆస్ట్రేలియా మీడియాలో కథనాలు వచ్చాయి. మారుబ్రాలో పోలీసులు రోడ్డుపై బ్రీత్ టెస్టింగ్‌ను నిర్వహిస్తుండటం చూసిన వార్నర్ తన కారును రోడ్డు పక్కన పార్కు చేశాడు. అనుమానం వచ్చిన పోలీసులు అతడికి బ్రీత్ అనలైజర్‌తో పరీక్షలు చేయగా పరిమితికి మించి మద్యం సేవించినట్లు తేలింది. అతని రక్తంలో అల్కాహాల్ స్థాయి 0.104గా నమోదైంది. ఆస్ట్రేలియాలోని నిబంధనల ప్రకారం అతను పరిమితి కంటే రెట్టింపు మద్యం సేవించాడు. దీనితో మారుబ్రా పోలీసు అధికారులు వార్నర్‌ను అదుపులోకి తీసుకున్నట్లు స్థానిక మీడియా పేర్కొంది. అతడిని పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళ్లి, అనంతరం బెయిల్‌పై విడుదల చేశారు. ఈ కేసుకు సంబంధించి వార్నర్ వచ్చే నెలలో కోర్టు ఎదుట హాజరు కావాల్సి ఉంటుంది.

# ధురంధర్ 2పై కోహ్లీ రివ్యూ.. ఇప్పటివరకు ఇలాంటి సినిమా చూడలేదంటూ ప్రశంసలు!

భారత క్రికెట్ జట్టు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఇటీవలే విడుదలైన బ్లాక్‌బస్టర్ చిత్రం 'ధురంధర్ 2'పై ప్రశంసల వర్షం కురిపించాడు. సోషల్ మీడియా వేదికగా తన అభిప్రాయాన్ని పంచుకుంటూ, భారతదేశంలో ఇంతటి అద్భుతమైన సినిమాటిక్ అనుభవాన్ని తానెప్పుడూ చూడలేదని పేర్కొన్నాడు. "ఈ రోజు సినిమా చూశాను. ఇండియాలో ఇలాంటి సినిమాటిక్ అనుభవాన్ని నేనెప్పుడూ చూడలేదని ధైర్యంగా చెప్పగలను. దాదాపు 4 గంటల పాటు ఒక్క క్షణం కూడా కనురెప్ప వాల్చకుండా చూశాను. దర్శకుడు ఆదిత్య ధర్ ప్రతిభ, నమ్మకం ఈ సినిమాలో కనిపిస్తున్నాయి. మీకు నా హ్యాట్సాఫ్. మీరు ఒక జీనియస్. నటీనటులందరూ అద్భుతంగా చేసినా, రణ్‌వీర్ సింగ్ ఈ సినిమాతో మరో స్థాయికి చేరుకున్నాడు. ఆయన నటన అద్భుతం" అని కోహ్లీ తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో పోస్ట్ చేశారు.కోహ్లీ భార్య, బాలీవుడ్ నటి అనుష్క శర్మ కూడా ఈ చిత్రంపై ప్రశంసలు కురిపించింది. దాదాపు 4 గంటల నిడివి ఉన్నప్పటికీ, సినిమా ఆద్యంతం ఆసక్తికరంగా సాగిందని పేర్కొంటూ, దర్శకుడు ఆదిత్య ధర్ ప్రతిభను, రణ్‌వీర్ సింగ్ నటనను ఆమె కొనియాడింది.వసూళ్ల విషయానికొస్తే, 'ధురంధర్ 2' బాక్సాఫీస్ వద్ద ప్రభంజనం సృష్టిస్తోంది. జియో స్టూడియోస్ విడుదల చేసిన లెక్కల ప్రకారం ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ. 1622 కోట్ల గ్రాస్ వసూలు చేసింది. దేశీయంగా రూ. 1041 కోట్ల నెట్ కలెక్షన్లు సాధించింది. యాక్షన్, జాతీయవాదం వంటి అంశాలతో రూపొందిన ఈ సినిమాకు అన్ని వర్గాల ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభిస్తోంది.





# ఆసీస్ మహిళా క్రికెటర్ ను పెళ్లాడిన ఇంగ్లండ్ మహిళా క్రికెటర్!

ఇంగ్లండ్ మహిళా క్రికెట్ జట్టు స్టార్ వికెట్ కీపర్-బ్యాటర్ అమీ జోన్స్ ఓ ఇంటివారయ్యారు. తన చిరకాల ప్రేయసి, ఆస్ట్రేలియా దేశవాళీ క్రికెటర్ పీపా క్లియరీని ఆమె వివాహం చేసుకున్నారు. ఏప్రిల్ 4న పశ్చిమ ఆస్ట్రేలియాలో వీరి వివాహం జరిగింది. ఈ విషయాన్ని అమీ జోన్స్ సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. "04.04.26 ది బెస్ట్ డే" అనే క్యాప్షన్‌తో పెళ్లి ఫొటోలను పంచుకున్నారు.మహిళల బిగ్ బాష్ లీగ్ (డబ్ల్యూబీబీఎల్)లో పెర్త్ స్కార్చర్స్ జట్టుకు ఆడుతున్న సమయంలో అమీ జోన్స్, పీపా క్లియరీ మధ్య పరిచయం ఏర్పడింది. ఈ స్నేహం ప్రేమగా మారడంతో 2022 నుంచి డేటింగ్‌లో ఉన్నారు. గత ఏడాది జులైలో వీరి నిశ్చితార్థం జరిగింది. తాజాగా ఇప్పుడు వివాహ బంధంతో ఒక్కటయ్యారు. ప్రస్తుతం వీరిద్దరూ ఇంగ్లండ్‌లోని లఫ్‌బరోలో కలిసి నివసిస్తున్నారు. వీరి వివాహ వేడుకకు ఇంగ్లండ్ క్రికెటర్లు నాట్ సివర్-బ్రంట్, కేథరిన్ బ్రంట్ బ్రైడ్స్‌మెయిడ్స్‌గా హాజరవడం విశేషం. ఇటీవలి కాలంలో మహిళా క్రికెట్‌లో స్వలింగ వివాహాలు సాధారణమయ్యాయి. ఇప్పటికే నాట్ సివర్-కేథరిన్ బ్రంట్ (ఇంగ్లండ్), డేన్ వాన్ నికెర్క్-మరిజాన్ కాప్ (దక్షిణాఫ్రికా) వంటి పలువురు స్టార్ క్రికెటర్లు వివాహ బంధంతో ఒక్కటైన విషయం తెలిసిందే. అమీ జోన్స్ ఇంగ్లండ్ జట్టులో కీలక ప్లేయర్‌గా కొనసాగుతుండగా, పీపా క్లియరీ ఆస్ట్రేలియా దేశవాళీ సర్క్యూట్‌లో బౌలర్‌గా రాణిస్తున్నారు.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం



## అల్లరి నరేశ్ 'కనక దుర్గ'... కెమెరా స్విచాన్ చేసిన కొణిదెల సురేఖ

విలక్షణ నటుడు అల్లరి నరేశ్ హీరోగా 'కనక దుర్గ' అనే కొత్త చిత్రం హైదరాబాద్‌లో పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి సురేఖ కొణిదెల ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తమిళ చిత్ర పరిశ్రమలో విజయవంతమైన నిర్మాణ సంస్థ అప్లాజ్ ఎంటర్‌టైన్‌మెంట్, ఈ సినిమాతో టాలీవుడ్‌లోకి అడుగుపెడుతోంది. టెంపుల్ టౌన్ పిక్చర్స్‌తో కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది.ప్రదీప్ మద్దాలి దర్శకత్వం వహిస్తున్న ఈ భక్తి ప్రధాన యాక్షన్ చిత్రానికి బీవీఎస్ రవి కథను అందించారు. ఇందులో కాజల్ చౌదరి హీరోయిన్‌గా, సుబ్బరాజు కీలక పాత్రలో నటించనున్నారు. ముహూర్తపు సన్నివేశానికి ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ క్లాప్ కొట్టగా, మెగాస్టార్ చిరంజీవి అర్ధాంగి కొణిదెల సురేఖ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. స్వప్న దత్ గౌరవ దర్శకత్వం వహించారు. భక్తి, యాక్షన్, భావోద్వేగాల కలయికగా ఈ సినిమా ప్రేక్షకులకు అద్భుతమైన అనుభూతిని ఇస్తుందని చిత్ర బృందం తెలిపింది. ఈ కార్యక్రమానికి అల్లు అరవింద్‌తో పాటు శ్యామ్ ప్రసాద్ రెడ్డి, హరీశ్ శంకర్, ప్రశాంత్ వర్మ, కోన వెంకట్, స్వప్న దత్ వంటి పలువురు సినీ ప్రముఖులు హాజరయ్యారు. దక్షిణ భారతంలో తమ ప్రయాణాన్ని విజయవంతంగా కొనసాగిస్తూ, ఇప్పుడు 'కనక దుర్గ'తో తెలుగులోకి అడుగుపెట్టడం ఆనందంగా ఉందని అప్లాజ్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రతినిధులు తెలిపారు. తెలుగు నేల ఆధ్యాత్మికతతో ముడిపడి ఉన్న కథతో తమ ప్రయాణం మొదలవ్వడం ప్రత్యేకమని టెంపుల్ టౌన్ పిక్చర్స్ నిర్మాతలు బీవీఎస్ రవి, అజిత్ ఠాకూర్ పేర్కొన్నారు. అమ్మవారిపై ఉన్న భక్తితో పాటు, ఒక మనిషి ఉన్నత శక్తిని ఎదుర్కొన్నప్పుడు ఏం జరుగుతుందనే కథాంశంతో ఈ సినిమా ఉంటుందని దర్శకుడు ప్రదీప్ మద్దాలి వివరించారు.

## ఆర్టిస్టులు అంటే నేరస్తులా?.. ట్రోలర్లపై రేణు దేశాయ్ ఆగ్రహం

సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న ట్రోలింగ్‌పై నటి రేణు దేశాయ్ మరోసారి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తన వ్యక్తిగత జీవితంపై అసభ్యకర వ్యాఖ్యలు చేస్తున్న నెటిజన్లకు 'భావ ప్రకటన స్వేచ్ఛ' అంటే ఏమిటో వివరిస్తూ ఒక ఘాటు వీడియోను షేర్ చేశారు."మీ దృష్టిలో ఆర్టిస్టులు అంటే నేరస్తులా లేక ఉగ్రవాదులా? అంత దారుణమైన మాటలతో దూషించడానికి వారు చేసిన తప్పేంటి?" అని ఆమె సూటిగా ప్రశ్నించారు. సెలబ్రిటీల అభిప్రాయాలు నచ్చకపోతే అన్‌ఫాలో చేయాలి తప్ప, నీచమైన పదజాలంతో దాడి చేయడం సంస్కారం కాదని హితవు పలికారు. చాలామంది బూతులు తిట్టడాన్ని 'భావ ప్రకటన స్వేచ్ఛ' అని పొరబడుతున్నారని, కానీ అది ముమ్మాటికీ వేధింపు కిందకే వస్తుందని ఆమె అన్నారు.ప్రతి మనిషికి సమాజంలో గౌరవంగా బతికే హక్కు ఉందని, ఎవరి వ్యక్తిగత స్వేచ్ఛను కాలరాయకూడదని రేణు అన్నారు. కష్టపడి పని చేస్తూ గౌరవంగా జీవించే కళాకారులను టార్గెట్ చేయడం మానుకోవాలని సూచించారు. ఇప్పటికే తనను దూషించిన వారిపై కేసులు పెట్టి అరెస్టు చేయిస్తున్న విషయాన్ని గుర్తు చేస్తూ, నెటిజన్లు తమ ప్రవర్తన మార్చుకోకపోతే కఠిన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని పరోక్షంగా హెచ్చరించారు. సోషల్ మీడియాలో హుందాగా ప్రవర్తించడం నేర్చుకోవాలని, అనవసరపు విమర్శలతో ఇతరుల మనోభావాలను దెబ్బతీయవద్దని ఆమె కోరారు.






# హీరో విజయ్ పై ఐశ్వర్య రాజేశ్ ప్రశంసలు

దక్షిణాదిలో వైవిధ్యమైన పాత్రలతో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి ఐశ్వర్య రాజేశ్... తాజాగా కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ గురించి చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా విజయ్ రాజకీయాల్లోకి అడుగుపెట్టిన తరుణంలో ఆయన వ్యక్తిత్వాన్ని కొనియాడుతూ ఐశ్వర్య చేసిన ఈ కామెంట్స్ ప్రాధాన్యత సంతరించుకున్నాయి.విజయ్ ఎప్పుడూ ఇతరుల గురించి తప్పుగా మాట్లాడరని, తన పని తాను చేసుకుంటూ వెళతారని ఐశ్వర్య తెలిపారు. బయట ఎంతమంది విమర్శలు చేసినా, నెగెటివ్‌గా మాట్లాడినా ఆయన అవేమీ పట్టించుకోకుండా తన లక్ష్యం వైపు సాగిపోతారని ఆమె పేర్కొన్నారు. ఈ లక్షణమే ఆయనను అందరికంటే ప్రత్యేకం చేస్తుందని అభిప్రాయపడ్డారు. "విజయ్ సార్‌కు తన అభిమానులే ప్రపంచం. వారిని ఎలా సంతోషపెట్టాలో ఆయనకు బాగా తెలుసు" అని ఐశ్వర్య కొనియాడారు. ఎన్ని అవరోధాలు ఎదురైనా తన వారి కోసం ఆయన నిలబడతారని, నేటి యువతకు ఆయన ఒక గొప్ప రోల్ మోడల్ అని ఆమె ప్రశంసించారు. సినిమాల విషయానికి వస్తే... ఆమధ్య వెంకటేశ్ సరసన నటించిన 'సంక్రాంతికి వస్తున్నాం' అనే సినిమాతో ఐశ్వర్య భారీ విజయాన్ని అందుకున్నారు. ప్రస్తుతం తిరువీర్‌తో కలిసి 'ఓ సుకుమారి' అనే చిత్రంలో నటిస్తూనే, మరిన్ని క్రేజీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2O23/85680, Cel1 No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com